సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
గురువారం 21 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 234
పేజీలు: 08 | వెల: రూ.2:00



## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో మిగతా 2 లో..



## కూకట్‌పల్లిలో ఎకరా 70 కోట్లు పలికిన ధర

7.8 ఎకరాల భూమిని దక్కించుకున్న గోద్రెజ్
హౌసింగ్ బోర్డుకు రూ 547 కోట్ల మేర ఆదాయం

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): హైదరాబాద్ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఉ త్తేజం కల్గించేలా , ఈరంగంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రతిష్టాత్మకమైన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో మిగతా 2 లో..

### వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా
# తీర్చిదిద్దుతాం





- హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి
- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపన

హైదరాబాద్,ఆగస్ట్20(సాక్ష్యం): రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉ న్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు మిగతా 2 లో..




# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

న్యూఢిల్లీ,ఆగష్టు20(సాక్ష్యం): ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ మిగతా 3 లో..

## ఫలించిన తెలంగాణ ఎంపీల పోరాటం

50వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
ఎంపీలను అభినందించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్,ఆగస్ట్20(సాక్ష్యం): రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం మిగతా 2 లో..

## జూబ్లీహిల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్

రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారి సమీక్ష

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను దృష్టి పెట్టుకుని ఇక్కడ స్పెషల్ సమ్మరీ రివిజన్ ని÷-వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. స్పెషల్ సమ్మరీ రివిజన్ షెడ్యూల్‌పై ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో హైదరాబాద్ జిల్లా మిగతా 2 లో..

### తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి
# పదవీగండం

కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన
ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్
లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి



న్యూఢిల్లీ,ఆగష్టు20(సాక్ష్యం): తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా.. కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను మిగతా 2 లో..

## రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

- బాధ్యత లేదన్నట్లుగా తప్పించుకుంటే ఎలా
- భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): రామంతపూర్ గోఖలే నగర్ మృతుల కేసులో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులేనని వ్యాఖ్యానించింది. ఎయిర్టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్‌ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు మిగతా 2 లో..



## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

నకిలీ మందుల అమ్మకాలపై కఠిన చర్యలు
వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మిగతా 3 లో..

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

- ఏవి సొల్యూషన్స్, ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ
- సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగుచూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడి దారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు- మిగతా 2 లో..

## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం
మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే మిగతా 2 లో..



### కాంగ్రెస్ పాలనలో రైతులు
# రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూలు కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కేసీఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో



### కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు
# జలకళ

- సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత
- భద్రాచలం వద్ద ప్రమాదస్థాయిలో గోదావరి
- భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక
- నిజాంసాగర్ 16 గేట్లు ఎత్తివేత
- కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం ఉధృతి

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వరదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు మిగతా 3 లో..

# సంపాదకీయం


## పేదలపక్షపాతి.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్డీఏ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్డీఏ కూటమికే తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ ఎవరికి వారే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతికినవారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విలువైన వ్యక్తిత్వాలు కలిగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకితమైన పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారనేది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాపరెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ-సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

## రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

మొదటిపేజీ తరువాయి..

అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్టెల్ తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని



గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్-టె-ల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటు-న్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి నోటీ-సులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీ-జీఎస్పీడీసీఎల్ తరపు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీ-జీఎస్పీడీసీఎల్, జీహెచ్‌ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.



## వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా
# తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి..

అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ-నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

## ఫలించిన తెలంగాణ ఎంపీల పోరాటం

మొదటిపేజీ తరువాయి..

ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## సాదాబైనామాలపై
# స్టే ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి..

పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.



## తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి
# పదవీగండం

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు.ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు
# రోడ్డెక్కారు

మొదటిపేజీ తరువాయి..

కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

## పోలీసుల అదుపులో మావోయిస్ట్ నేతలు

### రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత ఒకరు

హైదరాబాద్,ఆగష్టు20(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర పోలీసులు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చారు. మావోయిస్టు ఉద్యమంలో కీలక స్థానంలో ఉన్న ఇద్దరు ముఖ్య వ్యక్తులు తాజాగా పోలీసుల వలలో చిక్కారు. అందులో రాష్ట్ర కమిటీ- సభ్యురాలు సునీత ఒకరు. ఆమె మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ భార్యగా గుర్తించారు. సుదీర్ఘకాలంగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీ కార్యక్రమాలను నడిపిస్తున్న సునీత అరెస్టు మావోయిస్టు నేతృత్వానికి పెద్ద దెబ్బగా పోలీసులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మరో మావోయిస్టు నాయకుడు చెన్నూరి హరీష్ కూడా స్వచ్ఛందంగా లొంగిపోయాడు. మావోయిస్టు కదలికలు ఎక్కువగా ఉన్న తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పరిణామం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. ఆయన లొంగిపోవడమే కాకుండా, ఇప్పటి వరకు మావోయిస్టుల కార్యకలాపాలపై తనకు తెలిసిన విషయాలను అధికారులకు వెల్లడిస్తున్నట్లు- సమాచారం. ఇక ఈ తాజా పరిణామాలు మావోయిస్టుల భవిష్యత్ వ్యూహాలకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి..

గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## కూకట్‌పల్లిలో ఎకరా 70 కోట్లు పలికిన ధర

మొదటిపేజీ తరువాయి..

రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ , అశోక బిల్డర్ సంస్థలు కూకట్ పల్లి హౌజింగ్ బోర్డు కాలనీ లో 7.8 ఎకరాల విస్తీర్ణంలోని భూమిని కొనుగోలు చేయడానికి పోటీ పడ్డాయి. హౌజింగ్ బోర్డు బుధవారం నాడు పారదర్శకంగా ఈ - వేలం ద్వారా ఈ భూములను విక్రయించింది. ఈ భూమిని ఎకరం రూ.70 కోట్ల ధరతో ఈ భూములను గోద్రేజ్ సంస్థ ముందుకు కొనుగోలు చేసింది. గోద్రేజ్ సంస్థ ప్రవేశం ద్వారా హైదరాబాద్ పరిసరాల్లో రియల్టీ రంగం మంచి జోరందుకుని, పురోభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని అంటున్నారు. హై-టె-క్ సిటికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలు ఉండగా, తాజాగా గోద్రేజ్ ఆధ్వర్యంలో మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు రానున్నది. కూకట్ పల్లిలోని 7.80 ఎకరాల భూములను ఈ-వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు గత నెలలో నోటిఫికేషన్ ఇచ్చింది. బుధవారం నాడు ఆన్ లైన్ పారదర్శకంగా నిర్వహించిన వేలం పాటలో దేశ వ్యాప్తంగా పేరుగాంచిన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో, ప్రెస్టీజ్ అశోకా బిల్డర్స్ సంస్థలు పాల్గొన్నాయని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి. గౌతం తెలిపారు. సుమారు మూడున్నర గంటల పాటు- నిర్వహించిన ఈ వేలం పాటలో ఎకరాకు రూ .40 కోట్లు- కనీస ధరగా నిర్ణయించగా, బిడ్డర్లు 46 సార్లు ధరను పెంచుతూ వేలంలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో ఇందులో గోద్రేజ్ సంస్థ అత్యధికంగా ఎకరానికి 70 కోట్లు- చెల్లించడానికి ముందుకు వచ్చి భూములను దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూముల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ 547 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇలా భూముల విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం కల్గించే గృహ నిర్మాణ పథకాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన టౌన్ షిప్ లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి 70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్ షిప్ లో మొత్తం 194 ఫ్లాట్లు- ఉన్న రెండు టవర్లను (112 ఫ్లాట్లు-, 72 ఫ్లాట్లు-), గాజుల రామారం లోని 112 ఫ్లాట్ లు ఉన్న ఒక టవర్ ను బుధవారం నాడు లాటరీ ద్వారా కేటాయించారు. పోచారంలోని నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ 1650/ధరను, గాజులరామారంలోని వాటికి రూ 1995 /ను నిర్ణయించారు. ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎన్ టి పిసి ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ కు రూ.13.78 కోట్లకు, 122 ఫ్లాట్లు- ఉన్న మరో టవర్ ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టు వారికి రూ30 కోట్ల మొత్తానికి లాటరీ ద్వారా కేటాయించారు. అలాగే గాజులరామారం లోని 112 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎఫ్ సి ఐ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారికి రూ. 26.33 కోట్ల మొత్తానికి కేటాయించారు.

## జూబ్లీహిల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ బుధవారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం ఉంటుందని ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూలై 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండినవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు క్లెయిమ్స్ , అబ్జెక్షన్లు స్వీకరిస్తున్నట్లు- తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీ లోపు క్లెయిమ్స్, అబ్జెక్షన్ల డిస్పోజల్ ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబర్ 30వ తేదీన ఫైనల్ ఓటరు జాబితా పబ్లికేషన్ ఉంటు-ందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రివిజన్‌లో సహకరించాలని ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, తెలుగుదేశం, ఎంఐఎం, బహుజన సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ, సీపీఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణ, గోదావరి ప్రాజెక్టులకు
# జలకళ

మొదటిపేజీ తరువాయి..

గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం



కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 16 గేట్లను పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు- నీటిపారుదల శాఖ ఈఈ సాలోమన్ తెలిపారు. బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి సాగర్‌లోకి 71,200 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 12, 16, 20 గేట్లు-, 7, 8, 1 గేట్లను ఎత్తి 1,00600 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదులుతున్నట్లు- చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు (17.802 టీ-ఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1403 అడుగులు (15.612 టీ-ఎంసీలు)గా నమోదు అయినట్లు- అధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చుతుంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి నీటి ప్రవాహం ఉంది. ప్రస్తుతం అక్కడ 43.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. తెలంగాణలోని లక్ష్మీ బ్యారేజ్ నుంచి 9.04 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో భద్రాచలానికి ఇన్ ఫ్లో పెరిగింది. దీంతో ప్రతి అరగంటకు అక్కడ ప్రవాహం పెరుగుతోంది. దీనికి తోడు ప్రాణహిత నుంచి వరద నీరు భారీగా చేరడంతో ఉధృతంగా మారింది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ వద్ద 9.90 అడుగుల నీటి మట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లు- పైకి లేపి సముద్రంలోకి 7.40 లక్షల క్యూసెక్కులని విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ వద్ద కూడా నీటి ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద పోటెత్తింది. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు నిండుకుండలా మారాయి. జిల్లాలోని 414 చెరువులు అలుగు పారుతున్నాయి. 15 రోజుల కిందటివరకు జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో నీటి నిల్వలు లేవు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలాశయాల్లోకి భారీగా నీళ్లు చేరాయి. ఎగువన ఉన్న సింగూర్, పోచారం ప్రాజెక్టుల నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 3 రోజులుగా భారీగా వరద వస్తోంది. నిజాంసాగర్ లో దాదాపు పూర్తిస్థాయిలో నీరు చేరింది. నిజాంసాగర్ ఫుల్ కెపాసిటీ- 17.8 టీ-ఎంసీలుకాగా ప్రస్తుతం 15.943 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం సాయంత్రం



వరకు ఇన్ ఫ్లో 80వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. మంగళవారం 16 గేట్లు- ఎత్తి 85 వేల క్యూసెక్కుల నీటిని మంజీరానదిలోకి వదిలారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు కెపాసిటీ- 1.237 టీ-ఎంసీలకు గాను ప్రస్తుతం 1.164 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. 5 గేట్లు- ఎత్తి వరద నీటిని బయటకు వదిలారు. కళ్యాణి ప్రాజెక్ట్ లో పూర్తి నీటిమట్టం 409 మీటర్లు కాగా 408 మీటర్ల వరకు నీరుంది. సింగీతం రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీని పూర్తి మట్టం 416 మీటర్లు కాగా 416 మీటర్ల వరకు నీరు నిల్వ ఉంది. పోచారం, కళ్యాణి, కౌలాస్ సింగీతం రిజర్వాయర్ లు నిండాయి. వానకాలం, యాసంగి పంటలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది. జిల్లాలో మొత్తం 1,515 చెరువులు ఉండగా దాదాపు సగం చెరువులు నిండాయి. 173 చెరువుల్లో 25 శాతం వరకు నీరుండగా, 262 చెరువులు 25 నుంచి 50 శాతం వరకు వరకు నిండాయి. 356 చెరువుల్లో 50 నుంచి 70 శాతం వరకు, 260 చెరువుల్లో 75 నుంచి 100 శాతం వరకు నీళ్లు ఉన్నాయని ఇరిగేషన్ ఆఫీసర్లు చెప్తున్నారు. 414 చెరువులు అలుగుపారుతున్నాయి.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల



పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణ స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తమ మద్దతని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## మొక్కజొన్న పంట కోసం అషిటక పేరిట కొత్త కలుపు మందును విడుదల చేసిన గోద్రేజ్ ఆగ్రోవెట్

గడ్డి మరియు వెడల్పాటి ఆకులు గల కలుపు మొక్కలను నియంత్రించడానికి ఒక వినూత్న పరిష్కారం, ఐఎస్ కె జపాన్ సహకారంతో అభివృద్ధి చేయబడింది.

తెలంగాణ, ఆగస్టు 20, 2025: భారతదేశంలోని ప్రముఖ వైవిధ్యభరితమైన వ్యవసాయ – వ్యాపార సంస్థలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), మొక్కజొన్న పంట తో పాటుగా వచ్చే కలుపు మొక్కలను నివారించటం కోసం ప్రత్యేకంగా కొత్త కలుపు మందును విడుదల చేసినట్లు వెల్లడించింది. ఐఎస్ కె జపాన్ సహకారంతో అభివృద్ధి చేయబడిన ఈ నూతన కలుపు మందును ' అషిటక' పేరిట మార్కెట్ లోకి తీసుకువచ్చింది. భారతదేశంలోని మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు అయినటు వంటి గడ్డి మరియు వెడల్పాటి ఆకులు గల కలుపు మొక్కలను సమర్థవంతమైన రీతిలో నియంత్రించేందుకు తీసుకువచ్చిన ఒక వినూత్న పరిష్కారం ఇది. మొక్కజొన్న పంటకు కలుపు ముట్టడి ప్రధాన సమస్యగా ఉంటుంది. మరీ ముఖ్యంగా పంట పెరుగుదల దశలలో ఇది అధిక సమస్యను కలిగిస్తుంది. అషిటకను 2 నుండి 4 ఆకుల కలుపు దశలో వినియోగిస్తే , మెరుగైన రీతిలో కలుపు నియంత్రణను అందించగలదు.

ఈ ఆవిష్కరణ సందర్భంగా గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ, " పర్యావరణ, మార్కెట్ సవాళ్ల నుండి వ్యవసాయ రంగ భవిష్యత్తును కాపాడేలా, భారతీయ రైతులకు సాధికారత కల్పించే, వ్యవసాయ కుటుంబాలను ఉద్ధరించే వినూత్నమైన, పరిశోధన-ఆధారిత పరిష్కారాలను అందించడం గోద్రేజ్ ఆగ్రోవెట్ వద్ద మా లక్ష్యం. మొక్కజొన్న రైతులు మెరుగైన దిగుబడిని సాధించడానికి పంట ఎదిగే తొలిదశలో సమర్థవంతమైన రీతిలో కలుపు నిర్వహణ చేయడం చాలా ముఖ్యమైనది. ఈ ప్రాంతంలోని రైతులకు దిగుబడిని మెరుగుపరచడానికి , లాభదాయకతను పెంచడానికి శక్తివంతమైన పరిష్కారాన్ని అందించే దిశగా వేసిన ఒక ముందడుగుగా అషిటక విడుదల నిలుస్తుంది " అని అన్నారు.




అషిటక యొక్క ప్రభావవంతమైన కలుపు నియంత్రణ లక్షణాలు, మొక్కజొన్న పంటలో పంట-కలుపు పోటీని తగ్గిస్తుంది, పరిమితంగా వుండే నేల తేమ మరియు పోషకాలను మెరుగైన రీతిలో ఉపయోగించుకునేలా చేస్తుంది , పుష్పించే మరియు ధాన్యంగా మారేటటు వంటి క్లిష్టమైన దశలలో మొక్కల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. సిఫార్సు చేయబడిన మోతాదు అంటే – 2 – 4 కలుపు ఆకు దశలో 400 ml/ఎకరం సర్ఫ్యాక్టెంట్‌తో 50 ml/ఎకరం. ఈ మోతాదు కలుపు మొక్కలను ముందుగానే నియంత్రించడంలో సహాయపడుతుంది. వాతావరణ పరిస్థితులు కారణంగా మరింత తీవ్రమయ్యే కలుపు సంబంధిత దిగుబడి నష్టాలను తగ్గించడంలో కూడా సహాయ పడుతుంది. దీని ఫలితంగా మరింత స్థిరమైన ఉత్పత్తి, మెరుగైన పంట నాణ్యత, ముఖ్యంగా వర్షాధార ప్రాంతాలలో ఎదురయ్యే ఆదాయ అస్థిరతల నుంచి కాపాడుతుంది.

పశువుల మేత గా మాత్రమే కాకుండా పరిశ్రమ మరియు జీవ ఇంధనం కోసం కూడా మొక్కజొన్నకు డిమాండ్ పెరుగుతున్నందున, గోద్రేజ్ ఆగ్రోవెట్ రైతులకు వివిధ వ్యవసాయ-వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవడంలో సహాయపడటానికి అషిటకను విడుదల చేసింది. ఇది ఏడాది పొడవునా సరఫరాకు మద్దతు ఇస్తుంది మరియు పంట విరామ నెలల్లో ముడి పదార్థాల అంతరాలను తగ్గిస్తుంది.

## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ- అధికారులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 – 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు.సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహరించాలని నిర్ధేశిరచారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసివేయాలని ఆదేశించారు. నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్ధేశర చేశారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ధేశిరచారు. యాంటిబయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించి యాంటిబయాటిక్స్ అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డాక్టర్ల ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.


**Bank of India** Relationship beyond banking

**సుల్తాన్ బజార్ బ్రాంచ్**
చిరునామా: #4-3-161, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ టెక్డి, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001

**అనుబంధం-IV** [నియమం-8(1) చూడండి]
**స్వాధీన నోటీసు (స్థిరాస్తి కోసం)**

అయితే కింద సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుల్తాన్ బజార్ బ్రాంచ్, **తెలంగాణ జోన్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3, సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీతలు శ్రీ అబ్బాస్ షేక్, మరియు శ్రీమతి సమీన్ బేగం ఇద్దరి నివాసం** జినథ్ క్యాసల్, ఫ్లాట్ నం: 102, మొదటి అంతస్తు, ఉప్పర్‌పల్లి గ్రామం, జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్‌కోడ్: 500030 వారిని నోటీసులో పేర్కొన్న **రూ. 71,21,453.65** + వడ్డీ **@ 9.25%** 28.02.2025 నుండి, గృహ రుణ ఖాతాలో నెలవారీ అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో సహా నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని కోరుతూ **28/03/2025**న డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కింద సంతకందారు రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని **18 ఆగస్టు, 2025** తేదీన **స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడం జరుగుతుంది.

రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి రావాల్సిన **రూ. 71,21,453.65** + వడ్డీ **@ 9.25%** 28.02.2025 నుండి, గృహ రుణ ఖాతాలో నెలవారీ అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలకి లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై రుణగ్రహీత దృష్టిసారించాల్సిందిగా కోరడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ**

శ్రీ షేక్ అబ్బాస్ పేరున తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్, జిహెచ్ఎంసి, ఉప్పర్‌పల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం. 38/పార్ట్‌లోని ప్లాట్ నంబర్లలో 2, 3, 5, 6, 7, 8, 9 & ఓపెన్ ల్యాండ్, "జినథ్ క్యాసిల్"లో మొదటి అంతస్తులో 2055.00 చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో పూర్తయిన మొత్తం నివాస ఫ్లాట్ నం.102 యొక్క EQM, గోడ మందం మరియు సాధారణ ప్రాంతంతో సహా 64.77 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటా, సెల్లార్‌లో 112 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు కార్ పార్కింగ్, మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై

తేదీ: 18/08/2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ ఇండియా



**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan avalled by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 28th August 2025 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs

| S. No. | Account Name | Client ID | No.of Acc. | Bal.Outstanding as on 19/08/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **A S RAO NAGAR** | | | | |
| 1 | BOTTE A MARADONA | 7292344 | 001 | 3,11,298.00 | 50.20 |
| | **WARRANGAL** | | | | |
| 2 | ALLAM NIKHILA | 7705945 | 001 | 5,46,978.73 | 99.50 |
| 3 | ALLAM RAMESH | 7670973 | 001 | 2,42,513.00 | 52.70 |
| 4 | MOTTE RAKESH | 4546920 | 001 | 3,58,641.00 | 61.40 |
| 5 | RAJITHA K | 7634876 | 001 | 1,04,082.66 | 22.10 |
| | **BHUPALAPALLY** | | | | |
| 6 | NAKKA MAHESH | 4943591 | 001 | 26,779.00 | 4.80 |
| | **MANUGURU** | | | | |
| 7 | GANDLA ASHOK | 5014501 | 002 | 2,45,950.00 | 39.30 |
| | **KHAMMAM** | | | | |
| 8 | MADDELA VENKATA RAMANA | 4988702 | 001 | 52,654.50 | 9.80 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

TELANGANA | Date : 21.08.2025 — Sd/- Authorized Officer, CSB Bank



**Indian Bank** ALLAHABAD

**ఎ.ఎస్.రావు నగర్ బ్రాంచ్**
**ఎ.ఎస్.రావు నగర్, సికింద్రాబాద్**

**అనుబంధం-IV** {రూల్-8(1)}
**స్వాధీన నోటీసు (స్థిరాస్తి కోసం)**

అయితే కింద సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుల్తాన్ బజార్ బ్రాంచ్, **తెలంగాణ జోన్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3, సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీతలు శ్రీమతి కవిత బొల్లంపల్లి భర్త శ్రీనివాస్ రెడ్డి బొల్లంపల్లి మరియు శ్రీ శ్రీనివాస్ రెడ్డి బొల్లంపల్లి తండ్రి భూమి రెడ్డి బొల్లంపల్లి** వారు **ఇండియన్ బ్యాంక్, ఏఎస్ రావ్ నగర్ బ్రాంచ్‌కు** బకాయి ఉన్న **రూ. 25,63,803/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని కోరుతూ **11/06/2025**న డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కింద సంతకందారు రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని **14 ఆగస్టు, 2025** తేదీన స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడం జరుగుతుంది.

రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు ఇండియన్ బ్యాంక్ వారికి రావాల్సిన **రూ. 25,63,803/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే)** 11/06/2025 నాటికి) లోబడి ఉంటాయి.

సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను అనుసరించి సెక్యూరిటీలపై విమోచన హక్కులను పరిష్కరించే నియాలపై దృష్టి సారించాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాము.

**స్థిరాస్తి యొక్క వివరణ**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, కాప్రా సర్కిల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500062 లోని నయాక్రాంతి నగర్ వద్ద ఉన్న సర్వే నెంబరు 497 కింద 19-79/54 & 19-79/55 ప్రాంగణంలోని "రుక్మిణి రెసిడెన్సీ" నివాస సముదాయంలోని ఐదవ అంతస్తులో 1430 చదరపు అడుగుల సూపర్ బిల్డప్ ఏరియాతో కూడిన 502వ నెంబరు నివాస ఫ్లాట్ యొక్క భాగం మరియు పార్శిల్, ప్లాట్లు నెంబరు 54 & 55లో 58 చదరపు గజాలు లేదా 48.48 చదరపు మీటర్లు విభజించబడని వాటాతో మొత్తం ల్యాండ్ ఏరియా 600 చదరపు గజాలు లేదా 501.60 చదరపు మీటర్ల విస్తీర్ణం, 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలంతో సహా. ఫ్లాట్ సరిహద్దు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్. & ఫ్లాట్ నెం.501.

**1. ఆస్తి యజమాని: శ్రీమతి కవిత బొల్లంపల్లి భర్త శ్రీనివాస్ రెడ్డి బొల్లంపల్లి**
Asset ID: 200014439012

తేదీ: 14/08/2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఏఎస్ రావ్ నగర్ — ఇండియన్ బ్యాంక్



**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179

**రిజిష్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియా వాల్ స్ట్రీట్' అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర,
**ఫోన్ నం:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | పేట సమ్మక్క, పేట బక్కయ్య, మంతన సమ్మయ్య /NHL01110015910/ తిరుమల టాలీస్ ఎక్స్ రోడ్ | రేగులగూడెం (బూడిదపల్లి) గ్రామం & జిపి, కాటారం మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, తెలంగాణ పిన్‌కోడ్: 505503 వద్ద విస్తీర్ణం 195.77 చ.గజాలు, బిల్టప్ ఏరియా 526.0. చ.అడుగులు (ఆర్‌సిసి షీట్ రూఫ్), సైట్‌లో ఉన్న నిర్మాణాలతో, ఇంటి నం. 8-38టి. తూర్పు: పెద్దబ్బుడి మెయిన్ రోడ్ (దామెరకుంట రోడ్), పడమర-ఒడేటి రాజిరెడ్డి ప్లేస్, దక్షిణం-డోనర్ ప్లేస్, ఉత్తరం-ప్రభుత్వ భూమి | 25-07-2025 | 28-07-2025 & రూ. 409858/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం U/S 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి. SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేదీ: 21 ఆగస్టు 2025 | ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**Canara Bank** A Government of India Undertaking — सिंडिकेट Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)**
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A, ప్లాట్ నం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

**Ref No.:13(8)/2752/ARMB-HYD/2025-26/S9SERIES** — **Date: 20/08/2025**

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

**1 M/S.** ఎస్9 సిరీస్ మీడియా ప్రై. లి. ప్రాతినిధ్యం వహిస్తున్న దాని డైరెక్టర్లు **శ్రీ జీవన్ కుమార్ మునిపల్లి,** మరియు శ్రీమతి నందిని సిమాద్రి, ఇం.నం. 6-3-865/12, గ్రీన్‌ల్యాండ్ అపార్ట్‌మెంట్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016 **(రుణగ్రహీతలు)**

**2. శ్రీ జీవన్‌కుమార్ మునిపల్లి,** తండ్రి జీవన్ కేసవ, 14-20-677/231, వివేకానంద నగర్, వివేకానంద విగ్రహం దగ్గర, అల్లాపూర్, బాలానగర్, హైదరాబాద్ -500018. **(డైరెక్టర్)**

3. **శ్రీ నందిని సీమార్థి,** C/o ఎస్ కుమార్ స్వామి, ఫ్లాట్ నం. 001, గ్రీన్‌ల్యాండ్ అపార్ట్‌మెంట్స్, ఆర్‌బిఎల్ బ్యాంక్ లేన్, గ్రీన్ పార్క్ హోటల్ దగ్గర, అమీర్‌పేట్, సికింద్రాబాద్, హైదరాబాద్-500016 **(డైరెక్టర్)**

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా పేర్కొనబడతారు) చట్టం కింద నియమించబడిన అధీకృత అధికారిగా సర్ఫేసీ రూల్స్‌లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) క్రింద మీ అందరికి ఈ నోటీసును జారీ చేస్తున్నాము.

**మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలత/సంస్థకు M/s ఎస్9 సిరీస్ మీడియా ప్రై. లి. ప్రాతినిధ్యం వహిస్తున్న 1. శ్రీ జీవన్ కుమార్ మునిపల్లి (డైరెక్టర్) 2. శ్రీ నందిని సీమార్థి (డైరెక్టర్)వారిని రూ. 86,79,696/- (రూపాయలు ఎనభై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల తొంబై ఆరు మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని కోరుతూ 16.08.2021న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**

రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 05.03.2022 నాటి స్వాధీన నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనపరుచుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీన నోటీసును మన తెలంగాణ (తెలుగు) మరియు బిజినెస్ స్టాండర్డ్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో 09/03/2022న ప్రచురించడం జరిగింది.**

SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలను SARFAESI నియమాలలోని నియమం 8(6) తో చదవడానికి అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన 30 రోజులలోపు, సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. **20.08.2025 నాటికి రూ. 1,49,52,893.69 /- (రూపాయలు ఒక కోటి నలభై తొమ్మిది లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల తొంబై మూడు మరియు అరవై తొమ్మిది పైసలుమాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించాలి. లేని పక్షంలో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.

**I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా, లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా, లేదా iv.** ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.

**(సెక్యూరిటీ అసెట్స్ వివరాలు)**

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| తనఖాగా ఉంచిన ఆస్తి వివరాలు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిమితుల్లో తెలంగాణ రాష్ట్రం-507115 వద్ద కాంట్రాక్టర్స్ కాలనీ, కొత్త ఇంటి నెం. 20-5-50 కి అనుగుణంగా ఉన్న పాత ఇంటి నెం. 20-15/1 ని కలిగి ఉన్న నివాస గృహం 266.66 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడింది, RCC భవనం ప్లింత్ ఏరియా 1090 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, **ఉత్తరం:** 30'.0" మున్సిపల్ రోడ్డు, **దక్షిణం: సత్యనారాయణ ఇల్లు, తూర్పు.** గుర్రం శంకరయ్య ఇల్లు, **పశ్చిమం:** 30'.0" వెడల్పు గల మున్సిపల్ రోడ్డు; శ్రీ జీవన్ కుమార్ మునిపల్లి పేరు మీద | శ్రీ జీవన్‌కుమార్ మునిపల్లి, తండ్రి జీవన్ కేశవ |

ఇది సబ్జెక్ట్ చట్టం / లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.

తేదీ: 20/08/2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: డి. నం: 47-3-22, గ్రౌండ్ ఫ్లోర్ 5వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్టణం, ఎ.పి-530016. బ్రాంచ్ ఆఫీస్: డి: నం: 16-11-20/6/6/1/1, మొదటి అంతస్తు, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌షుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036. బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003.

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.

దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | మైత్రి విక్రమ్ కుమార్ (రుణగ్రహీత), ఎం సందీప్ కుమార్, అరుణ్‌కుమార్ మత్తేరీ, మైత్రి ఉమా దేవి (సహ-రుణగ్రహీత) Lan No.LHHDA00001525066 LHHDA00001525144 | చుడి బజార్, హైదరాబాద్ తెలంగాణ 500012 వద్ద ఉన్న ఇంటి నం. 14-8-133, 134 యొక్క యావత్తు. | రూ. 19,40,755.00/- ఆగస్టు 12, 2025 | రూ. 36,09,749/- / రూ.3,60,975/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | కోరాడ శ్రీనివాసరావు (రుణగ్రహీత) కోరాడ వెంకట లక్ష్మి (సహ-రుణగ్రహీత) Lan No. LHVPM00001361595 | అల్లిపురం టౌన్, జివిఎంసి లిమిట్స్, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ 530020 ఎల్లమ్మతోట ప్రాంతంలోని సర్వే నెం. 1675, టిపి నెం. 13/49 డి నెం. 28-8-1/1, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 18150తో ఉన్న ఆర్‌సిసి రూఫ్డ్ కమర్షియల్/రెసిడెన్షియల్ జి+1 బిల్డింగ్ | రూ. 38,08,363.00/- ఆగస్టు 12, 2025 | రూ. 44,45,280/- / రూ.4,44,528/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | మొహమ్మద్ హుస్సేన్ (రుణగ్రహీత) నేహా (సహ-రుణగ్రహీత)Lan No. LHDSK00001551047 LHDSK00001551048 | ఇంటి నం.2-95 (కొత్తది), (పాత ఇంటి నం.3-8), అసెస్‌మెంట్ నం.226, పూర్వీకుల ఆస్తి గ్రామకంఠం భూమి, మునీరాబాద్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, మేడ్చల్ మండలం, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా కె వి రంగారెడ్డి తెలంగాణ 50140. | రూ. 31,89,188.70/- ఆగస్టు 12, 2025 | రూ. 35,10,281/- / రూ.3,51,028/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | మాడ్గుల సురేష్ (రుణగ్రహీత) మాడ్గుల జంగమ్మ (సహ రుణగ్రహీత) Lan No. LHDSK00001575246 LHDSK00001575247 | వనస్థలిపురం రెసిడెన్షియల్ కాంప్లెక్స్ యొక్క ఫేజ్ నెం. 4, వార్డ్ నెం. 6 కింద, సాహెబ్ నగర్ కలన్ విలేజ్ రెవెన్యూ మండలం హయత్ నగర్, ఎల్బి నగర్, హైదరాబాద్ తెలంగాణ 500070 వద్ద ఇంటి నంబర్ 6-4-82/2/503 (p124 & 127 సౌత్) పిటిన్ నెం. 1030606066 "శైల సిరి నివాస్" ఫ్లాట్ నెం. 503, 5వ అంతస్తులో ప్లాట్ నెం. 124 మరియు 127 సదరన్ సైడ్ పార్ట్, ఎస్. నెం. 201లో కేటగిరీ - 1, నివాస ఫ్లాట్ యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 127 మరియు 30 అడుగుల వెడల్పు గల రోడ్డు., దక్షిణం: ప్లాట్ నెం. 123., తూర్పు: ప్లాట్ నెం. 125 మరియు 126., పశ్చిమం: 33 వెడల్పు గల రోడ్డు. ఐదవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 503 సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లు మరియు కారిడార్., పశ్చిమం: ఓపెన్ టు స్కై | రూ. 38,37,432.10/- ఆగస్టు 12, 2025 | రూ. 41,17,500/- / రూ..4,11,750/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | వంగల తేజస్విని (రుణగ్రహీత) కథా సుబ్రమణ్యం గౌడ్ (సహ-రుణగ్రహీత) Lan No.LHRCD00001579894 | మీర్‌పేట్ ఓల్డ్ విలేజ్ బాలాపూర్ రెవెన్యూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మండలం రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ తెలంగాణ 500097 వద్ద సర్వే నెం. 18, బ్లాక్ నెం. 2, ప్లాట్ నెం. 3లో ఇల్లు సౌత్ పార్ట్, | రూ.39,72,424.00/- ఆగస్టు 12, 2025 | రూ.41,14,395/- / రూ.4,11,440/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | సుమన్ రాజానంద్ (రుణగ్రహీత) సరితా పవార్ (సహ-రుణగ్రహీత) Lan No. LHSEC00001657404 LHSEC00001657444 | గుండ్లపోచంపల్లి గ్రామం మరియు మేడ్చల్ మల్కాజ్‌గిరి హైదరాబాద్ తెలంగాణ 500050 వద్ద ఫ్లాట్ నెం. G07-a, సర్వే నెం. 40, 40/1, వాసు శ్రీ సన్‌రైజ్, బ్లాక్-ఎలోని ఉన్న భాగం మరియు పార్శిల్ | రూ.60,84,667.36/- ఆగస్టు 12, 2025 | రూ.61,42,500/- / రూ.6,14,250/- | సెప్టెంబర్ 16, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 | సెప్టెంబర్ 23, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 22 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు సెప్టెంబర్ 22, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో సెప్టెంబర్ 22, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో సెప్టెంబర్ 22, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి. తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి. అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : ఆగస్టు 21, 2025
ప్రదేశం : హైదరాబాద్, విశాఖపట్టణం, రంగారెడ్డి

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

## ప్రజా సమస్యల అధ్యయన పోరు యాత్ర

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలను వెంటనే పూర్తి చేయాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)
సిపిఎం ఆధ్వర్యంలోప్రజా సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా ఈరోజు మిర్యాలగూడ మండలం తడకమళ్ళ,తక్కెళ్ళపాడు గ్రామంలో అసంపూర్ణంగా ఉన్నటువంటి మినీ పీహెచ్సీ క్లస్టర్ సెంటర్,ఆయుష్మాన్



ఆరోగ్య మందిర్, హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లను పరిశీలించడం జరిగింది. మండలం లో 13 మినీ పీహెచ్ సి లు ఉండగా వాటి భవనాలు కొన్ని ప్రారంబానికి నోచుకోకుండా ఉండగా మిగతావి పూర్తికాకుండా అసంపూర్ణనంగా ఉన్నవి వెంటనే అధికారులు వాటిని పరిశీలించి తక్షణమే భవనాలు పూర్తి చేస్తే ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తీసుకురావాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. వైద్యం ఎంతో ఖరీదైనదిగా మారుతున్నటువంటి నేటి పరిస్థితులలో ప్రభుత్వము వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా వారికి కచ్చితంగా అన్ని రకాల వైద్యం అందించడం కోసం కృషి చేయాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి రవి నాయక్,జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల కమిటీ సభ్యులు చౌగాని వెంకన్న, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య, లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం చేశారు.

## అనుమతులు లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి: సతీష్ గౌడ్

దేవరకొండ: ఆగస్టు 20 (సాక్ష్యం)
దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని దేవరకొండ, కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రాల్లో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్



అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవరకొండ, కొండ మల్లేపల్లి పట్టణాలలో కొంతమంది వ్యక్తులు విద్య ను వ్యాపారంగా మార్చి, అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లను, ప్రైవేటు హాస్టల్ లను నిర్వహిస్తూ పిల్లల భవిష్యత్తు, వారి ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని ఆరోపించారు. ఈ కోచింగ్ సెంటర్లకు విద్యాశాఖ నుండి ఎలాంటి గుర్తింపు లేకుండా నడిపిస్తూ, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ వేలకు వేల ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లను గుర్తించి వాటిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి మల్లేష్, బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం దేవరకొండ మండల అధ్యక్షులు పోతురాజు ధనరాజ్ యాదవ్, బీసీ పొలిటికల్ జేఏసీ దేవరకొండ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సత్యం, బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం డిండి మండల కార్యదర్శి కుంభం సిద్ధూ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ విద్యార్థి చందంపేట మండల అధ్యక్షులు పచ్చిపాల మహేష్ యాదవ్, నేరేడుగోమ్ము మండల అధ్యక్షుడు నారమోని హరీష్ యాదవ్, చింతపల్లి గోపి గౌడ్, గొడుగు శివ యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## నూతన వధూవరులను ఆశీర్వధించిన బిఎల్ఆర్

**ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 20(సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం ఉమ్మడి దిలావర్ పూర్ గ్రామపంచాయతి లో తెలంగాణ ఎమ్మెల్సీమరియు నల్గొండ డీసీసీ



ప్రెసిడెంట్ స్వగ్రామం లో కేతావత్ శంకర్ నాయక్ పెద్ద అన్న కుమారునీ వివాహం తానే ఎమ్మెల్సీ శంకర్ నాయక్ దగ్గర ఉండి కేతావత్ దినేష్ జ్యోతి వివాహం జర్పించారు ఈ నూతన వివహ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ కుమారులు కేతావత్ అఖిల్ కేతావత్ సోను టీపీసీసీ మెంబర్ చిరుమరి కృష్ణయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పొదిల శ్రీనివాస్,సామాజిక వేత్త కొండ లక్ష్మణ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి, గాజుల శ్రీనివాస్,బస్మయ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ లీడర్ బొంగర్ల వినోద్ మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సిద్దు నాయక్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాస్ బత్తుల శ్రీను,బొంగరల కిరణ్ హరితేజ గౌడ్ కుక్కల సురేష్,బంగారి డీజే వినోద్ మహేష్ సద్దాం ఖాదర్ హరీష్ హనుమయ్య సందీప్ తదితరులు పాల్గొని వారిని ఆశీర్వదించారు.

# ఈ క్వారీ మాకొద్దు బాబోయ్..



కోట్లకు అధిపతులు.. అయినా వారి ధనదాహం తీరడం లేదు. ప్రకృతి సృష్టించిన సహజ సౌందర్యాలను విధ్వంసం చేస్తూ.. పర్యావరణాన్ని దెబ్బతీస్తూ.. అక్కడి నివసించే ప్రజల ప్రాణాలకు, ఆవాసంగా చేసుకుని బతుకుతున్న వన్య ప్రాణులకు ముప్పు తలపెడుతూ భవిష్యత్లో మహా ప్రళయానికి బరితెగించారు. ఇప్పటికే సహజ వనరులను దోచేసి ఇనుప పెట్టెలను నింపుకునే పనిలో పడ్డారు.... సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామ పరిధిలోని మిడి వేస్ట్ గ్రానైట్ నిర్వహకులు..

- మిడ్ వేస్ట్ గ్రానైట్ క్వారీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- క్వారీ విస్తరణకు అనుమతులను ఇవ్వద్దని కలెక్టర్ కు వేడుకోలు
- ప్రజా అభిప్రాయ సేకరణలో అసలు ప్రజలు ఎక్కడున్నారు
- అనుకూలమైన వ్యక్తులతో తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ
- నేరుగా కలెక్టరే ప్రజాభిప్రాయ సేకరణ చేయాలంటూ గ్రామస్తుల డిమాండ్

**కోదాడ ఆగస్టు 20( సాక్ష్యం):**

**ప్రాణాలతో చెలగాటం:**

క్వారీ ఏర్పాటు చేసి కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం



మంగలి తండా గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. క్వారీ పేలుళ్ల ధాటికి వారి ప్రాణాలతోపాటు ఆస్తులు పోయే ప్రమాదముంది.క్వారీలలో రాళ్లను పేల్చడం వల్ల కలిగే శబ్దాలు చుట్టుపక్కల ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని, ముఖ్యంగా రాత్రివేళల్లో నిద్రకు ఆటంకం కలిగిస్తున్నాయి. క్వారీలలో జరిగే కార్యకలాపాల వల్ల వెలువడే ధూళి చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి, ప్రజల ఆరోగ్యంపై, పంటలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.భూమి కంపించడం వల్ల ఇళ్లు దెబ్బతింటాయి, బీటలు వారుతాయి. అనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.క్వారీలలో ఉపయోగించే రసాయనాలు నీటిలో కలిసి, నీటిని కలుషితం చేస్తాయి, తద్వారా తాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుంది అని వాపోతున్నారు . హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుకుని క్వారీ ఉడడంతో..క్వారీలకు సంబంధించిన వాహనాల రాకపోకల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది అన్నారు..ధూళి, కాలుష్యం కారణంగా ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులుతో బాధపడుతున్నారు. క్వారీలలో నీటిని ఎక్కువగా ఉపయోగించడం వల్ల, భూగర్భ జలాలు అడుగంటిపోతాయి అని పేర్కొన్నారు.

**గ్రానైట్ వేస్టేజీతో గత ఏడాది కోతకు గురైన జాతీయ రహదారి:**

క్వారీలో వేస్టేజ్ రాళ్లను డంపు చేయడం వలన క్వారీ వెనక వైపున పెద్ద గుట్టగా ఏర్పడి. పాలేరు వాగు నుండి వచ్చే వరద నీరు వెడల్పుగా ప్రవహించేందుకు వీలు లేకుండా ఏర్పడింది.గత ఏడాది సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు కురిసిన వర్షపు నీరు ప్రవహించేందుకు వీలు లేకపోవడంతో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతం వద్ద జాతీయ రహదారి కోతకు గురి అయింది. అంతేకాకుండా వందల ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది. గతంలో రైతులు పలువురు జర్నలిస్టులు క్వారీ నిర్వాహకులను ఇలా ఎలా డప్పు చేస్తారని ప్రశ్నిస్తే మా పరిధిలోనే మా భూములనే చేసుకున్నామని సమాధానమిచ్చారు. ఈ ఏడాది ఆ డంపింగ్ అంతకంతకు పెరిగిందే కానీ అక్కడ నుంచి డంపింగ్లు తొలగించలేదు. ప్రస్తుతం తిరిగి మరల భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మళ్లీ తీవ్ర వరదలు వస్తే జాతీయ రహదారి మళ్లీ కోతకు గురవుతుందని, పంటలు నష్టపోతామని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రజాభిప్రాయ సేకరణ పై పెదవి విరుస్తున్న గ్రామస్తులు...**

కొన్ని ఏండ్లుగా ప్రకృతిని విధ్వంసం చేస్తూ కోట్లు గడిస్తున్న మిడ్ వేస్ట్ గ్రానైట్ వారు తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తృతం చేసుకునేందుకు విస్తరణ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం క్వారీలో ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నడిచింది. ప్రజాభిప్రాయ సేకరణ ఉందని చుట్టుపక్కల గ్రామాలలోని నల్లబండగూడెం మంగలి తండా గ్రామస్తులకు నేరుగా సమాచారం ఇవ్వకుండా కేవలం వారికి అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే సమాచారం ఇచ్చి క్వారికి అనుకూలంగా విస్తరణ కోసం చెప్పించుకున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే గ్రామాలలో చాటింపు వేయించి ప్రజలకు నేరుగా సమాచారం ఇవ్వాలి కానీ కొంతమంది నాయకులకు మాత్రమే సమాచారం ఇవ్వడం ఏమిటనీ వారు ప్రశ్నించారు.... గతంలో క్వారీ ఏర్పాటు సమయంలో మీకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం,



మీ గ్రామాలను అభివృద్ధి చేస్తామని నమ్మించి మమ్మల్ని నట్టేట ముంచారని ఇప్పుడు అభివృద్ధి మాట దేవుడెరుగు బ్లాస్టింగ్ దాటికి ప్రతిరోజు రాత్రి బిట్టు బిక్కుమంటూ కాలం వెళ్ళదిస్తున్నామన్నారు. జాతీయ రహదారికి అనుకొని ఉన్న మా రహదారుల అద్వానంగా ఉన్నాయని ఈ క్వారీ పుణ్యాన రహదారులు కూడా మాకు సరిగ్గా లేవంటూ తెలిపారు. మా నీరు కలుషితం అవతుంది మా పంట పొలాలు దెబ్బతింటున్నయి మేము రోగాల బారిన పడుతున్నామంటూ అధికారులకు విన్నవించుకున్న మాకు మాత్రం న్యాయం జరగడ లేదన్నారు. బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పరిగణంలోకి తీసుకోకుండా నేరుగా కలెక్టర్ క్వారీ వద్దకు వచ్చి గ్రామస్తుల తోటి తిరిగి మరలా ప్రజాభిప్రాయ కార్యక్రమం చేపట్టాలని వారు కోరుకుంటున్నారు... ఇదిలా ఉండగా మంగళవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అధికారుల ముందు కొంతమంది గ్రామస్తులు, సిపిఎం బిజెపి పార్టీ వాళ్లు లేవనెత్తిన ప్రశ్నలను కప్పిపుచ్చుకునేందుకు కొంతమందికి గ్రానైట్ నిర్వాహకులు ముడుపులు చెల్లించినట్లుగా సమాచారం

**బాంబ్ బ్లాస్ట్ తో బావిలో నీళ్లు ఇంకిపోతున్నాయి:**
**కనక లింగయ్య, మంగలి తండా రైతు**



మిడ్ వేస్ట్ క్వారీలో బాంబ్ బ్లాస్ట్ లు బాగా జరుగుతు న్నాయి. దీంతో వ్యవసాయ బావులన్నీ బూడుతున్నాయి. బావిలో నీళ్ళని ఇంకిపోతున్నాయి. పంట పొలాలకు భారీ నష్టం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం భారీ బాంబ్ బ్లాస్ట్ కు పొలంలో కలుపుతీస్తున్న మహిళలపై గ్రానైట్ రాయి కొద్దిపాటి దూరములో పడ్డది. ఇది రెండోసారి కావడంతో పొలంలో పనిచేయడానికి కూలీలు సైతం రావడంలేదని రైతు అన్నారు.

## గణేష్ మండలి నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి పట్టణ సీఐ శివశంకర్**

కోదాడ ఆగస్టు 20 (సాక్ష్యం)
ప్రభుత్వ నిబంధనల ప్రకారం గణేష్ మండలి నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాలని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో శాంతి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ...గణేష్ మండపాలను ఎవరికి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద సందర్శించే మహిళలపై యువతులపై ఈవ్ టీజింగ్ జరగకుండా చూడాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా డీజే సౌండ్ పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలని కోరారు. డీజేలు పూర్తిగా నిషేధించడం జరిగిందని కోరారు. మైక్ పర్మిషన్ కోసం సంబంధిత ఏ సి.పి ని సంప్రదించి తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరా ఆగకుండా వీధిదీపాలు వెలిగేటట్లు చూసుకోవాలి, షార్ట్ సర్క్యూటివ్ జరగకుండా మంచి నాణ్యత గల వైర్లను ఉపయోగించాలి. ప్రతి గణేష్ మండపం వద్ద ఉదయం వేళలో రాత్రివేళలో కమిటీ సభ్యులు ఉండాలి. మండపం వద్ద అసాంఘిక చర్యలు లేకుండా



చూసుకోవాలి. ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీస్ అధికారులు తనిఖీ వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారు. అపరిచిత వ్యక్తుల కనిపిస్తే పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు. యువకులు కోపతాపాలకు వెళ్లకుండా సంయమానం పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రథానికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నిమర్జనం రోజు వీలైనంతవరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, టిపిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ,తహసిల్దార్ వాజిద్ అలీ, పట్టణ సీఐ శివశంకర్, కమిషనర్ రమాదేవి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని, పీస్ కమిటీ సభ్యులు ఎండి జబ్బర్, కనగాల నారాయణ, అల్తాఫ్ హుస్సేన్, నూనె సులోచన, సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గొడుగులు పంపిణీ చేసిన ఆర్ కే వై టీమ్

శేరిలింగంపల్లి, సాక్ష్యం :



రాష్ట్రం లో వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పేదలకు గొడుగులు పంపిణీ చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన ఆర్ కే వై టీమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. అనంతరం నిష్కల్, వికాస్ అనే యువకులను కండువా కప్పి భారతీయ జనతా పార్టీ లోని ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని నిరుపేదలకు ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గణేష్ ముదిరాజ్ నీ అభినందిస్తూ,అలాగే ఇలాంటి ప్రజా సంక్షేమ,సేవా కార్యక్రమా లలో ఆర్. కే.టీమ్ సభ్యులు ఎల్లప్పుడూ మొదటి వరుసలో ఉంటారని కొనియాడారు, వీటితో పాటు కాలనీ లు,బస్తీలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎక్కడైనా సమస్య ఉంది అంటే వెంటనే స్పందించి పరిష్కరించేలా చూడాలని కోరారు,మీకు ఎలాంటి సహకారం కావాలన్న అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు,అన్ని డివిజన్లలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,రాజేష్ గౌడ్,జె.శ్రీనివాస్, శివరాజ్, పాపయ్య, పవన్,రాహుల్, హరి, జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన స్వప్నను సన్మానించిన రామకోటి సంస్థ

- యువతకు, మహిళా లోకానికి స్వప్న ఆదర్శం
- కొనియాడిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు
- కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు



**రాయపోల్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** గజ్వేల్ పట్టణానికి చెందిన సిరినేని స్వప్నకు వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందడం అభినందనీయమని అన్నారు బుధవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు స్వప్నకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంత ఆడబిడ్డకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వృక్ష శాస్త్రంలో డాక్టరేటు పట్టా రావడం ఆనందంగా వుందని, ఇది మహిళ లోకానికి, యువతకు ఆదర్శం అని కొనియాడారు. విద్యా రంగంలో మరెన్నో పరిశోధనలు చేసి భవిష్యత్తు యువ తరానికి ఆదర్శం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్న తండ్రి వెంకట్ రెడ్డి సామాజిక కార్యకర్త సాధిక్ పాషా, సంతోష్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలు స్ఫూర్తితో పనిచేద్దాం



**సిద్ధిపేట ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తి తో పనిచేద్దాం అని సిద్ధిపేట నియోజక వర్గం ఇంచార్జీ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట పొన్నాల చౌరస్తా వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి సిద్ధిపేట నియోజక వర్గం ఇంచార్జీ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజక వర్గం ఇంచార్జీ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారికే దక్కుతుంది అని అన్నారు. రాజీవ్ గాంధీ కలలు సాకారం కావాలంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంపమహేందర్ రావు ముద్దం లక్ష్మీ బొమ్మల యాదగిరి కౌన్సిలర్ సాకి ఆనంద్ రియాజుద్దీన్ గయాజుద్దీన్ హర్షద్ నజ్జు వహాబ్ సాయి ప్రతాప్ సంతోష రజిని సన రాజ్ బహదూర్ రెడ్డి పాల్గొన్నారు.

### 50లక్షల రామ నామాలు
## లిఖించిన గందె రమేష్ అభినందనీయం

- నేటి యువతకు ఆదర్శం గందె రమేష్
- 15 సంవత్సరాల రామకోటి లిఖితం అమోఘం
- ఘనంగా సన్మానించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



**గజ్వేల్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** రామ నామమే ప్రాణమని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ పిలుపుమేరకు గత 15 సంవత్సరాల నుండి అరక్షణం కూడా వృధా చేయకుండా 50 లక్షల రామ నామాలను లిఖించి రామకోటి సంస్థకు అందించి రామభక్తిని చాటుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన యువ భక్తుడు గందె రమేష్. బుధవారం నాడు భద్రాచల సీతారాముల శాలువాతో ఘనంగా సన్మానించి భద్రాచల తలంబ్రాలు దంపతులకు అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. 50లక్షల రామ నామాలు గందె రమేష్ లిఖించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి నామాన్ని ప్రతి రోజు తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు కూడా లిఖించి రామకోటి సంస్థకు అందిస్తున్నారని తెలిపారు. శాశ్వతమైనది రామనామం ఒక్కటే అన్నారు. రామకోటి సంస్థ తలపెట్టిన 1000కోట్ల లిఖిత మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### బాధిత కుటుంబాలకు
## ప్యాక్స్ ఛైర్మన్ తన్నీరు శరత్ రావు పరామర్శ



**బెజ్జంకి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్) :** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి సోదరుడు ముక్కిస బాపురెడ్డి ఇటీవల మరణించగా, ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, బెజ్జంకి పీఏసీఎస్ ఛైర్మన్ తన్నీరు శరత్ రావు బుధవారం రోజున, బాపురెడ్డి కుమారుడైన వంశీకృష్ణ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అంతకంటే ముందు ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కిస రాజిరెడ్డి ఎడమ చేతికి గాయం కాగా పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు కరివేద దేవేందర్ రెడ్డి ముక్కిస తిరుపతి రెడ్డి, తాడూరి రాంరెడ్డి, పల్లె బాల్ రెడ్డి, చిలువేరు బాల్ రెడ్డి, ముక్కిస జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



**నంగునూరు ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** భారీ వర్షాల నేపథ్యంలో వాగుల వద్ద,చెక్ డ్యాంల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఇలా కలెక్టర్ కే హేమావతి అధికారులకి సూచించారు. నంగునూరు మండలం లో మోయ తుమ్మెద వాగు ఘనపురం గ్రామం, ఖాతా గ్రామంలోని పలు చెక్ డ్యామ్ మరియు లో లెవెల్ వంతెనలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 10 రోజుల నుండి నిరంతరాయంగా నీరు చెక్ డ్యామ్ నుండి ప్రవహిస్తున్నట్లు ఇక్కడ నుండి కోహెడ మండలం మీదుగా లోయర్ మానేరు డ్యామ్ లో నీరు చేరుతుందని రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. వర్షపాతం పెరిగితే లో- లెవెల్ వంతెన పైనుండి నీరు వెళతాయని ఆ సమయం రాకపోకలు నిలిపివేయాలని ఎల్లపుడు మానిటర్ చెయ్యాలని రెవెన్యూ సిబ్బందికి తెలిపారు. అలాగే వంతెన కింది భాగంలో పైప్ లలో గడ్డి తుంగ తొలగించాలని చెత్త చెదారం చేరకుండా చూసుకోవాలని తెలిపారు.

## క్షేత్ర సందర్శనలు



**రాయికోడ్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** మండల వ్యవసాయ అధికారిని సారిక గారు ఖంజమల్పూర్ మరియు మాటూరు గ్రామాల్లోని అధిక వర్షాలకు నష్టపోయిన పంటల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఎరువులను పై పాటుగా వేయటం కంటే స్ప్రే రూపంలో పిచికారి చేయడం ద్వారా ఎరువును పంటకు వేయగలరు, ఎందుకనగా అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పై పాటగా పిచికారీ చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుంది.చేనులో నిలబడి ఉన్న నీటిని కాలువల ద్వారా తీసి 19:19:19 ను ఎకరాకు కేజీ చొప్పున పై పాటుగా పిచికారి చేసుకోగలరు.నానో యూరియా ను ఎకరానికి 500 ఎంఎల్ చొప్పున పిచికారీ చేసుకోవాలి. మరియు ఎండు తెగులు సోకిన యెడల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలి.ఇట్టి కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు శివ కుమార్,నిఖిల్,నవీన్ మరియు రమేష్ లు పాల్గొన్నారు.

## రైతులకు యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలం

- యూరియా బస్తాల కోసం రైతన్నల పడిగాపులు - యూరియా అందించకుంటే రైతుల పక్షాన ఉద్యమిస్తాం
- దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సర్వగారి యాదవ రెడ్డి



**రాయపోల్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** రైతులకు సమయానికి యూరియా ను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సరు గారి యాదవ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎరువుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్లిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు అంటే రైతులకు యూరియా కొరత సృష్టించడమేన అని ఆయన ప్రశ్నించారు. వర్షాలు కురువడంతో రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా ఎంతో అవసరమని. కానీ వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వలన రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదని. దౌల్తాబాద్ మండలంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తుందని. వారం రోజులు గడుస్తున్న యూరియాను రైతులకు అందించడంలో అధికారులు వైఫల్యం చెందడం దారుణం అన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. రైతుల పట్ల వారికి ఉన్న ప్రేమ అర్థమవుతుందని పేర్కొన్నారు. వానకాలం సీజన్లో రైతులు ఎంత మేరకు పంటలు వేశారో వాటి అంచనాల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడంలో వ్యవసాయ అధికారులు స్పందించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ ఎనుకటి రోజులు వచ్చాయని. రెండు బస్తాల యూరియా కోసం క్యూలైన్లు. ధర్నాలు. రాస్తారోకోలు. చెప్పులు. పట్టా పాస్ బుక్కులు లైన్లో పెట్టడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఆచరణకు మించి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు. రైతులకు వరగబెట్టింది ఏమీ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే రైతులకు పెద్ద పీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు యూరియా కొరత ఉంటే ఏ ఒక్క నాయకుడు రైతుల పక్షాన మాట్లాడకపోవడం దారుణం అన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు. నిధులు నియామకాలపై ఉద్యమం చేపట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో కోటి ఎకరాల మాగానికి సాగునీరు అందించాలని సంకల్పంతో ప్రాజెక్టు నిర్మిస్తే కాంగ్రెస్ బిజెపి నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉ ందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు జీవనాధారం అని . ఆ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సశ్యామలం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రైతులు రాజకీయ సమాధి చేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా రైతులకు యూరియా సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కీ గుణపాఠం చెబుతారు

– మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




**నంగునూరు ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో జిల్లా సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీ పోయిన శ్రద్ధ రైతులకు యూరియా పంపిణీ పైన మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్తలు పడుతున్నారు.రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం వేస్తే రేవంత్ ప్రభుత్వం అందపాతలానికి తొక్కిందనిరేవంత్ రెడ్డి ప్రభుత్వం కుంభ కర్ణుడిల నిద్రిస్తుంది.నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో చెప్పులు లైన్ ల పెట్టే పరిస్తితి నుండి-కే సీఆర్ ప్రభుత్వంలో చెప్పు లకు చెక్ పెట్టీ రైతుల చెంతకు యూరియా అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది.సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదువడ్లు అమ్మి మూడు నెలలు అయిన రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు.రుణమాఫీ పేరిట రైతులను ఎంతకాలం ఉసూరు పోసుకుంటవ్ రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి ఇచ్చింది.ఏంటి అన్ని ఎగ్గొట్టడం తప్ప-ఏ ఎన్నికలు పెట్టిన కాంగ్రెస్ కు ఆ చేతులేగుణ పాఠం చెపుతాయి. అందాల పోటీలకు మీటింగ్ లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్ లు పెట్టడంట్లేదు.రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి బడీబయ్ చోటబాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారుకాంగ్రెస్ బీజేపీ ఎంపీ లు ఏం చేస్తున్నారు.యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు.51సార్లు డిల్లీ వెళ్ళిన రేవంత్ రెడ్డికి యూరియా ఇచ్చి దమ్ములేదు,ఆయనకు ముందుచూపు లేదు.రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు.యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటాం.రేవంత్ నోరు విప్పితే కేసీఆర్ తిట్టుడు తప్ప ఏం లేదు.వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, దువ్వల మల్లయ్య, లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పద్మ, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ కుమారుడికి రోడు ప్రమాదంలో గాయాలు



**జాహీరాబాద్, ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** పట్టణములో మంగళవారం రోజు రాత్రి కి ఎనిమిది గంటల ప్రాంతంలో హై పాత ఆర్ టి ఓ చెక్ పోస్ట్ నుండి సొంత పనుల నిమిత్తమై వెళు తున్న అసిమ్ మరియూ అరిఫ్ ఇద్దరు కలిసి బైపాస్ దాటుతున్న సందర్భంలో హైదరాబాద్ నుండి మహారాష్ట్ర వైపు వెళుతున్న కారు ఢీ కొనడంతో ఇద్దరు అక్కడే రోడు పై పడడంతో చుట్టు ప్రకన గలవారు సంరోయి హెూస్పెటల్ కు తీసుకుని వెళ్లి సయ్యద్ జలలొద్దిన్ కి సమాచారం ఇవ్వడంతో వరు హెూస్పెటలకు రావడం జరిగింది. ప్రమాదంలో అసిమ్ గారికి కాలు విరిగింది. తలకు బలమైన గాయలైన మరి ఒకరు అరిఫ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఉ స్మానియా హెూస్పెటల్ కు రిపర్స్ చెయ్యడం జరిగింది. ఆయన పరిస్థితి విషమించడంతో డాక్టర్ల పరివేక్షణలో ట్రీట్ మెంట్ జరుగుతుంది. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మరియూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మరియ ఎమ్మెల్యే కున్నామనేని సాంబశివరావు మరియూ మాజీ రాజసభ సభ్యులు అజీజ్. పాషా సీపీఐ రాష్ట్ర మహాసభలు ఉన్నద్దున వారు రాలేకపోయారు. జలలొద్దిన్ కి ఫోన్లో పరామర్శించాడాం జరిగింది. జాహీరాబాద్ ఎమ్మెల్యే మనిక్ రావు, మొయోద్దీన్ బండి మోహన్, సీపీఐ డివిజన్ కార్యదర్శి కె. నర్సిములు అఫ్జల్, శంకర్, మైనోద్దీన్ జిల్లా సహాయ కార్యదర్శి, ఎండీ.రైమాన్, జిల్లా కార్యవరగా సభ్యులు మైబూబ్ ఖాన్ పర్మశించారు.

### గుంతలు పూడ్చి రోడ్డు
## మరమ్మత్తు చేయించిన మాజీ సర్పంచ్



**బెజ్జంకి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** బెజ్జంకి మండల కేంద్రం నుండి కల్లేపెల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో గల మూల మలుపు వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడంతో మండల కేంద్రం నుండి కల్లేపల్లి, ఇల్లంతకుంట వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను తెలుసుకున్న బెజ్జంకి గ్రామ మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య జేసీపి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెప్పించి గుంతలు పూడ్చి, రోడ్డు మరమ్మత్తు చేయించారు. కల్లేపెల్లి, ఇల్లంతకుంట వెళ్లే వాహనదారులు, పలువురు గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ రావుల నర్సయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బండి వేణు, సంగ రమేష్, గుండారం పర్శరాములు, చెరుకూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను పట్టించుకోని ప్రభుత్వం

- ముదిరాజుల అభివృద్ధికి మొండి చేయి
- రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య ఉన్నప్పటికీ అభివృద్ధిలో శూన్యం
- చేప పిల్లల పంపిణీ పై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
- జిల్లా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గాండ్ల కృష్ణ ముదిరాజ్




**కౌడిపల్లి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేప పిల్లల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తుందని మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గాండ్ల కృష్ణ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అధిక శాతం ఉన్న ముదిరాజులకే మొండి చేయి చూపిస్తే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వం పాలనలో ముదిరాజుల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి పథకాలతో పాటు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. దీనికి తో పాటు ముదిరాజుల ఎదుగుదలకు చెరువులు, కుంటల్లో చేప పిల్లలు పంపిణీ చేసి ఆదుకుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేప పిల్లల పంపిణీ ఊసే లేదని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఉపాధి కోసం టూ వీలర్స్ వెహికల్, ఫోర్ వీలర్ ఫ్రీగా ఇవ్వడంతో పాటు ఉపాధి పొందడానికి సబ్సిడీ లోన్లు అందజేసింది అన్నారు. మెదక్ జిల్లాలో 308 మత్స్యకార సొసైటీలు ఉ న్నాయని ఎంతోమంది చెరువుల మీద ఆధారపడి బ్రతికే మత్స్యకారులు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్సకారులను పట్టించుకోకుండా చేప పిల్లల పంపిణీలో నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పడకుంటే మత్స్యకారులంతా ఎక్కడికి అక్కడ ఆందోళనలు, ధర్నాలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు పైగా మత్స్య సహకార సొసైటీలు ఉన్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల పట్ల శ్రద్ధ వహించి ముదిరాజుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ తో పాటు ఉపాధి అవకాశాల కోసం సబ్సిడీ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు కుంటలు నిండగానే చేప పిల్లల పంపిణీ చేసిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువు కుంటలు పొంగిపొర్లుతున్నప్పటికీ చేప పిల్లల పంపిణీ చేపట్టడంలో నీలి నీడలు కమ్ముకుంటుందని, ఎంతోమంది మత్స్యకారులు చేప పిల్లలపై ఉపాధి కోల్పోయి రోడ్డునపడి పట్టణాలకు వెళ్లి కంపెనీలలో, అడ్డాకూలిలుగా మారుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ముదిరాజుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహించకుండా ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని లేదంటే ముదిరాజులు ఏకమై ఆందోళనలు చేయనున్నట్లు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కనికరించి ముదిరాజులకు ప్రభుత్వ పథకాలు తోపాటు చేప పిల్లల పంపిణీ చేయాలని కోరారు.

# పటిష్టంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు

**ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు**
**సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్**

అమరావతి,ఆగష్టు20(సాక్ష్యం): నూతన క్రమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్(ఒఈ),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ఈసఈ),మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్ళు,ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం వంతం చేయాలని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు,జైళ్ళు, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాల,బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే -ట్రైనింగ్ అండ్ కెపాసిటీ- బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్,మానిటరింగ్ ఆఫ్ ఆర్గనైజ్డ్ -క్రై-మ్,వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీ కరణ,తగిన సిబ్బంది ఏర్పాటు-,సిటిజన్ సెంట్రిక్ ప్రోవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇ-మెయిల్ సేవలను సిసిటిఎన్‌స్తో ఇంటిగ్రేషన్,ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఎపి పోలీసులు చేపట్టిన ఎపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,శక్తి యాప్ వంటి వినూతన్న చర్యలను గోవింద్ మోహన్ ప్రశంసించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ కలక్టరేట్లు- సహా డివిజన్,మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పారు.డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో,వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- చెప్పారు.అదే విధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో నమోదుకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- తెలిపారు. ఈవీడియో సమావేశంలో జైళ్ళశాఖ డిజి అంజనీ కుమార్,శాంతి భద్రతల అదనపు డిజి ఎన్.మధుసూదన్ రెడ్డి,జైళ్ళశాఖ డిఐజి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాధార వార్తలపై సాక్షిపై పరువునష్టం దావా

**బిఆర్ నాయుడు వెల్లడి..తిప్పి కొట్టిన సాక్షి**

తిరుపతి,ఆగష్టు20(సాక్ష్యం): సాక్షి టీవీ, సాక్షి పత్రికపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు పరువునష్టం దావా వేశారు. ఈనెల 10, 14 తేదీల్లో సాక్షిలో నిరాధార వార్తలు ప్రచురించారని ఆయన ఆరోపించారు. ఈ వార్తలతో తన వ్యక్తిగత ప్రతిష్ఠతోపాటు భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. రూ.10 కోట్లు- తితిదేకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సాక్షి టీవీ ప్రసారాలు నిలిపివేయాలంటూ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం కథనాలల వ్యహారంలో లీగల్ నోటీసుల అంశంపై సాక్షి మీడియా సంస్థ స్పందించింది. టీ-వీ5 లీగల్ నోటీసుల ఉడత ఊపులకు భయపడేది లేదని, పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అరాచకాలపై పోరాటం ఆగదని స్పష్టం చేసింది. మీ నిర్లక్ష్యంతో తొక్కిసలాటలో భక్తులు చనిపోయారు.. అది నిజంకాదా?. క్షమాపణ చెప్తే చనిపోయిన వారు బతికొస్తారా? అని టీ-టీ-డీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నది నిజం కాదా?. బీఆర్‌నాయుడి హయాంలో.. తిరుమలలో దళారుల దందా పెరిగిపోయిన మాట వాస్తవం కాదా?. మీ చేతకానితనంలో సామాన్యులకు ఇబ్బందులు వాస్తవం కాదా?. రోజుల తరబడి క్యూలైన్‌లో ఇబ్బంది పడుతోంది నిజం కాదా?. ఏఐ -టెక్నాలజీతో దర్శనాలు సాధ్యం కాదని మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం వెంకన్న సాక్షిగా చెప్పింది నిజం కాదా?. డిప్యూటీ- సీఎం పవన్ దర్శనానికి వెళ్లారనే అక్కసుతో పూజారికే మెమో ఇచ్చింది నిజం కాదా?.. అని సాక్షి మీడియా సంస్థ నిలదీసింది. భక్తులకు సరైన సదుపాయలు కల్పించాలన్నదే మా తాపత్రయం. టీడీపీని రాజకీయాలకు అతీతంగా ఉంచాలన్నదే సాక్షి ఆకాంక్ష. సామాన్య భక్తుడికి మెరుగైన సేవలు అందించాలన్నదే మా డిమాండ్. శ్రీవారిని కేవలం వీఐపీలకు పరిమితం చేయడంపై ప్రశ్నించడం ఆగదు. తిరుమల పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అరాచకాలపై మా పోరాటం ఆగదు అని సాక్షి మీడియా సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు

**పదివేలమంది ఆడపడచులకు సారెతో పాటు చీర**
**పిఠాపురం మహిళలకు పవన్ కానుక**

అమరావతి,ఆగష్టు20(సాక్ష్యం): శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మి వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మీ వత్రం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభ మవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటు-ంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు- చేసుకోవాలని మహిళలకు సూచించారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

## గిన్నిస్రికార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర

అమరావతి,ఆగస్ట్20(సాక్ష్యం): ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటు-ంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే దిశగా కృషి చేస్తామని చంద్రబాబు, లోకేశ్, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

# ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు

**గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి**
**వచ్చే మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం**
**సంక్రాంతి కల్లా 2 లక్షల ఇళ్లు పూర్తి**
**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**
**ఆరులక్షల మందికి ఇళ్లు కావాలని సర్వేలో తేలిందన్న మంత్రులు**

అమరావతి,ఆగష్టు20(సాక్ష్యం): రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్ల నిర్మాణం.. ప్రస్తుతం ఉన్న పరిస్థితి.. టిడ్కో ఇళ్లకు సంబంధించి సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు... రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు.



పట్టణాల్లో 2 సెంట్లు-, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు. సంక్రాంతి కి 1 లక్షా 83 వేల టిడ్కో ఇళ్లు అందుబాటులో కి తెస్తామన్నారు మంత్రి నారాయణ. రాష్ట్రానికి పీఎంఏవై అర్బన్... బీఎల్సీ, పీఎంఏవై గ్రామీణ. ప్రాంతాల ఇళ్లు... పీఎం జన్మాన్ కింద మొత్తం 18 లక్షల 59 వేల 504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9 లక్షల 51,వేల 351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2 లక్షల 81 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు- ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు- చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు- త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు-, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. 2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు -టె-ండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది...గృహ నిర్మాణశాఖ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసిందని, ఆరు లక్షల మందికి గృహ అవసరాలున్నట్టు- గుర్తించామని మంత్రి పార్థసారథి తెలిపారు. గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రులు పార్థసారథి, నారాయణ మీడియాతో మాట్లాడారు.
ఎంత మందికి ఇళ్లు కావాలనేదానిపై 15 రోజుల్లో సర్వే చేస్తాం. ఎన్టీఆర్ హౌసింగ్ కింద గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. హౌసింగ్, టిడ్కో కలిపి 2లక్షల ఇళ్లు సంక్రాంతికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.. పీఎంఏవై కింద మిగిలిన 5లక్షల ఇళ్లను రెండో ఏడాది పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. రెండేళ్లలో మొత్తం 9లక్షల ఇళ్లు పూర్తి చేసేలా హౌసింగ్ విభాగం చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం రూ.2,900 కోట్ల కేంద్రం నిధులను మళ్లించింది. అప్పటి ఆర్థిక అవకతవకలను సీఎం దృష్టికి తీసుకెళ్లాం. గత ప్రభుత్వం తప్పిదం కారణంగా లబ్ధిదారులు చెల్లించాల్సిన ఈఎంఐలు రూ.140 కోట్లను సీఎం ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వం చెల్లించిందని మంత్రులు వివరించారు.

# ఏఐ ద్వారా రెండుగంటల్లోనే దర్శనం

**శ్రీవాణి దర్శన వేళలు మారుస్తున్నాం**
**విఐపి దర్శనాలను 8నుంచి 8-30కి ముగిస్తాం**
**అన్యమతస్థులు ఉంటే విఆర్ఎస్ ద్వారా పంపిస్తాం**
**టిటిడిపై భూమన పనికట్టుకుని దుష్ప్రచారం**
**టూరిజం పేరుతో రోజా టిక్కెట్లు అమ్ముకున్నారు**
**మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు**

తిరుపతి,ఆగష్టు20(సాక్ష్యం): ఏఐ ద్వారా భక్తులకు రెండు గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు- తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయెద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు -టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా? అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఒంటిమిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు- కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళ్లు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ- టెండర్ల ద్వారా హోటళ్లు కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ- ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం.బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించామని నాయుడు తెలిపారు. టిటిడి పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. తీర ప్రాంతాల్లో మతమార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మించాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. టిటిడి అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు ఉన్నాయి. ఆలయాల విషయమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతామని అన్నారు.

# సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

**జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు**
**రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్**
**రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంల సిఎం చంద్రబాబు**

అమరావతి,ఆగస్ట్20(సాక్ష్యం): రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు.
ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ- ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ-రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా



అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు- చేసినట్లు- ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడిదారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

# వివాదంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా

**అటవీ అధికారులపై రాత్రి దాడి**
**పోలీస్ స్టేషన్‌లో అటవీ ఉద్యోగుల ఫిర్యాదు**

అమరావతి,ఆగష్టు20(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అధికార పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలపై పలు ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి.. ఇక, టీడీపీ ఎమ్మెల్యేలు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు.. ఎమ్మెల్యేలకు టీ-డీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చెబుతున్నా... వార్నింగ్‌లు ఇస్తున్నా.. కొందరి తీరు మారడం లేదట.. అయితే, తాజాగా మరో టీ-డీపీ ఎమ్మెల్యే వివాదంలో చిక్కుకున్నారు.. శ్రీశైలం శిఖరం చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆయన అనుచరుల దాడి చేశారంటూ ఫారెస్ట్ సిబ్బంది ఆరోపిస్తున్నారు.. రాత్రి శిఖరం చెక్ పోస్ట్ దగ్గర తన వాహనాన్ని ఆపి హంగామా చేశారని.. శ్రీశైలం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆయన అనుచరులు దాడి చేశారంటున్నారు ఫారెస్ట్ బీట్ సిబ్బంది.. ఆత్మకూరు నుంచి వస్తూ శిఖరం చెక్ పోస్ట్ దగ్గర తన వాహనాన్ని ఆపి ఆ రహదారిలో విధులకు వెళ్తున్న అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే అడ్డుకున్నారని చెబుతున్నారు.. సున్నిపెంటలోని తమ కార్యాలయం నుంచి విధులకు వెళ్తున్న ఫారెస్ట్ డీఆర్‌వో మురళీ నాయక్, ఫారెస్ట్ గార్డులు గురవయ్య, మోహన్ కుమార్, డ్రైవర్ కరిముల్లాలను దుర్భాషలాడారని అన్నారు.. ఆపై ఫారెస్ట్ వాహనాన్ని తానే నడుపుతూ ఫారెస్ట్ సిబ్బందిని కూడా వాహనాల్లో ఎక్కించుకు ఎమ్మెల్యే వెళ్లారని అంటున్నారు.. తెల్లవారుజామున రెండు గంటల వరకూ వారిని ఎమ్మెల్యే, ఆయన అనుచరులు తిప్పినట్టుగా తెలుస్తుండగా.. ఫారెస్ట్ గార్డ్ గురవయ్యపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారని చెబుతున్నారు... ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి , ఆయన అనుచరులు తమపై దాడి చేశారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఫారెస్ట్ సిబ్బంది.. ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేశారు ఫారెస్ట్ సిబ్బంది.. డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి దాడి ఘటనను వివరిస్తామన్నారు. ప్రభుత్వం పరంగా ఆ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని, ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శరీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచరులు దాడి చేశారని అటవీశాఖ ఉద్యోగులు ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టు -టైగర్, మార్కాపురం డివిజన్‌లోని నెక్కంటి రేంజ్ అటవీ ఉద్యోగులపై మంగళవారం రాత్రి శ్రీశైలం సమీపంలోని శిఖరేశ్వరం వద్ద ఎమ్మెల్యే, అనుచరులు దాడి చేశారని శ్రీశైలం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## యూరియను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలి

– జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మిర్యాలగూడ రూరల్ 20(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా పై మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్షించారు.జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వచ్చిన తర్వాత సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు ,వ్యవసాయ అధికారులు అవసరం ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. యూరియా సక్రమ సరఫరా లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని,ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

6 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు అంబటి వెంకటకృష్ణ



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 20(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ 6 వ వార్డ్ ఇందిరమ్మ కాలనీలో ఐదు రోజుల క్రితం అనుమానస్పంద స్థితిలో చనిపోయిన ఇందిరమ్మ కాలనీకి చెందిన మాధగోని రాములు మనవడు మాధగోని ఈశ్వర్ నేడు దశదినకర్మ సందర్భంగా సంతాపం తెలిపారు మరియు కాంగ్రెస్ పార్టీ 6 వ వార్డు అధ్యక్షుడు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇట్టి కార్యక్రమానికి 25 కేజీల బియ్యం 15 కేజీల చికెన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ అధ్యక్షుడు అంబటి వెంకటకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు మరియు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పుడు మీ కుటుంబానికి ఉంటాయి అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఆరో వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగల శ్రీనివాస్ రెడ్డి పల్లె భాస్కర్ ఒంటెద్దు లక్ష్మారెడ్డి మలిగిరెడ్డి సోమిరెడ్డి మలిగిరెడ్డి ప్రతాపరెడ్డి రాహుల్ గౌడ్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు అని 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ తెలిపారు.

## అవసరం ఉన్న ప్రతీ రైతుకు యూరియ పంపిణీ

వ్యవసాయ అధికారులతో బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 20(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా పై మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్షించారు.జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని వారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు.యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వచ్చిన తర్వాత సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు ,వ్యవసాయ అధికారులు అవసరం ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలని వారు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ యూరియా సక్రమ సరఫరా లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని,ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

### మాజీ ప్రధాని స్వర్గీయ

## శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 20(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్ల మిర్యాలగూడ పట్టణంలో నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు 1986 లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే ప్రయత్నం చేస్తూ జవహర్ నవోదయా విద్యాలయాలను స్థాపించిన గొప్ప నాయకులు వారని అన్నారు దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారు అలాగే సూపర్ కంప్యూటర్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన నాయకత్వం వారిదన్నారు వారిని స్మరించు కుంటూ వారి బాటలో ప్రతిఒక్కరం నడుస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మరియు బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### ఈవ్ టీజింగ్ సోషల్ మీడియాపై

## శ్రీ వాగ్దేవి హైస్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు




**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** ఈవ్ టీజింగ్ సోషల్ మీడియాపై జరుగుతున్నటువంటి సంఘటనల పై బుధవారం నాడు ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీం సీఐ కరుణాకర్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీతారాంపురం లోని శ్రీ వాగ్దేవి హై స్కూల్లో, షీ టీం ఏ ఎస్ ఐ నందిపాటి ప్రభాకర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. షీ టీం పని చేసే విధానం,స్త్రీలు మహిళలు విద్యార్థులు యువతులు ఇంటిలో మరియు బయట వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎలా సహాయం పొందు కోవాలి ఎమర్జెన్సీ లో 100 కాల్ ఎలా యూస్ చేయాలి, ఆన్లైన్ ఫ్రాడ్స్ గేమ్స్ పట్ల యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడు చుటకు మరియు,డ్రగ్స్ జోలికి వెళ్లకుండా మైనర్లూ డ్రైవింగ్ జోలికి వెళ్లకుండా మొదలు అనేక అంశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ జి,రవీందర్ మరియు బీసీ జేఏసీ నాయకులు చేగొండి మురళీ యాదవ్, శ్రీ వాగ్దేవి స్కూల్ డైరెక్టర్ సోమ గాని శ్రీనివాస్, ప్రిన్సిపల్ భవ్య,అధ్యాపక బృందం, వాజిద్ ,పద్మ, వాణి, వెంకటరమణ, సరస్వతి, వసంత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా కలెక్టర్



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 20(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా హాలియా పరిధిలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు వారి పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లను రెగ్యులర్ గా సందర్శించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, హాలియా 30 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పనులు పరిశీలించారు అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఛాంబర్ లో ఓపి, ఏఎన్ సి, మందులు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల ఆగస్టు 20( సాక్ష్యం)** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి,ఎద్దులపూరి కృష్ణ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు అపారమైనవి రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని,ఆయన చేసిన సేవలను కొనియాడారు.రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,ఎస్.కె ఇబ్రహీం,కోనేటి కృష్ణ,పోకల అశోక్,ఏర్పుల పరమేష్,బొబ్బిలి రామ్ రెడ్డి,ఇమ్మడి వెంకటేశ్వర్లు,సిలివేరు శేఖర్,చెరుకుపల్లి శ్రీశైలం,ఇమ్రాన్, దేశపాక రాజేష్,కొసనం అశోక్,సంతు సింగ్,సల్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓరియెంటేషన్ ప్రోగ్రాంకు హాజరైన హైడ్రా కమీషనర్ రంగనాథ్



**సికింద్రాబాద్, ఆగస్ట్ 20 (సాక్ష్యం)** ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ విద్యార్థులకు సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఉస్మానియా యూనివర్సిటీ విసి కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్ప టికప్పుడు టెక్నాలజీని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు.

### మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ (81) జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోభారత రత్నమాజీ ప్రధానిస్వర్గీయ రాజీవ్ గాంధీ(81)జయంతి వేడుకలు



మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వంటి.కొమ్ము యుగంధర్ రెడ్డి జిల్లా యువ నాయకులు నూకల.అభినవ్ రెడ్డి మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి. రఘు వీర రెడ్డి పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్ మాజీ సర్పంచ్. భానోత్ రాంలాల్ సీనియర్ నాయకులు షేక్. ఆఫజల్ గుగులోత్. రవినాయక్..వీసారపు శ్రీపాల్ రెడ్డి నారెడ్డి. చంద్రకాంత్ రెడ్డి.గుండగాని వెంకన్న.. కోట వెంకటరెడ్డి. బయ్య.లింగయ్య.గంధసిరి. బిక్షపతి. గుండగాని వేణు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు

## భీమవరం సూర్యాపేట రోడ్డు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

– మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశురాములు



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** దేవుడు అనుగ్రహించిన పూజారి కనికరించనట్లు భీమవరం సూర్యపేట రోడ్డు పరిస్థితి ఉందని మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశు రాములు అన్నారు. భీమారం సూర్యాపేట రోడ్డుకు నిధులు మంజూరై 10 సంవత్సరాలైనా ఇంతవరకు రోడ్డు అసంపూర్తిగా ఉందని తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పూర్తి చేసేలా చూడాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి మరియు ఎమ్మెల్యేకి ఆయన బుధవారం రోజున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం వాహనాలు తిరిగి మార్గాన్ని అధికారులు మరియు గత పాలకులు పట్టించుకునే పాపాన పోవట్లేదు అని రోడ్డు అసంపూర్తిగా ఉన్న కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆక్సిడెంట్లకు దారితీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.

## దేవరకొండలో విలేకరుల సమావేశం



**దేవరకొండ:20 ఆగష్టు 2025,(సాక్ష్యం)** దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు స్థానిక పత్రిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విలేకరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన విలేకరులకు ఇండ్ల స్థలాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు త్వరితగతిన జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న అర్హులైన ప్రజలకు సంక్షేమం అందేలా ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీడియా వహించాలి అని కోరారు. అదేవిధంగా, అతిత్వరలో దేవరకొండలో ప్రెస్ సంఘ భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ హామీ ఇచ్చారు.శాసనసభ్యులు సమాజంలో విలేకరు వృత్తి గొప్పతనాన్ని వర్ణిస్తూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధానం ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు.

### గణేష్ మండప వివరాలను

## నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

– సిఐ మన్మధ కుమార్




**చౌటుప్పల్ ఆగస్టు 20 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపాలిటీలో గణేష్ ఉత్సవ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో తమ మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఆన్‌లైన్ అప్లికేషన్‌ను బుధవారం ప్రారంభించడం జరిగిందని, చౌటుప్పల్ మున్సిపాలిటీలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు ముందస్తు అనుమతి తీసుకుంటే మానిటరింగ్ చేయడం సులభం అవుతుందన్నారు. కావునా ప్రతి మండప నిర్వాహకులు ఆన్లైన్లో తమ వివరాలు నమోదు చేయాలన్నారు.

### దేశానికి సుస్థిర పాలన

## అందించి ఆదర్శంగా నిలిచింది రాజీవ్ గాంధీనే

– కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఆగస్టు 20 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని,ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి,యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,నాయకులు జలకం శ్రీనివాస్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,కల్లూరి కుశాల్, ముద్దసాని సురేష్, జంజీరాల మనోహర్, జలీల్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన,బిజ్జాల అనిల్, జలగం వెంకన్న,యశోద, మహంకాల దుర్గేష్, జాటోత్ రమేష్ నాయక్, నడిగడ్డ మధు, నడిగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి

## కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్ సర్కిల్ ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ మెయిన్ రోడ్ రాజీవ్ గాంధీ సర్కిల్ వద్దనున్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలను, సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, నాగేశ్వరరావు, సురేందర్ రెడ్డి, ఉదయ్, మల్లికార్జున్, సూర్య కిరణ్, కృష్ణ గౌడ్, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, భాస్కర్, శశికళ, శకుంతల, జ్యోతి, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## దేవాలయ కోడె ఆవులకు మేత వేసి
# మానవత్వం చాటుకున్న ఎల్‌హెచ్‌పీఎస్ నేతలు

- దేవాలయ కోడె ఆవుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆలయ ఈఓ, చైర్మన్ల పై చర్యలు తీసుకోవాలి
- చలించిపోయిన లంబాడి హక్కుల పోరాట సంఘం నేతలు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఆవులకు మేత వేసి ఆకలి దాహార్తిని తీర్చారు
- మానవత్వం చాటుకున్న ఎల్ హెచ్ పీఎస్ నేతలను భక్తులు, ప్రజలు అభినందించారు.
- గో సంరక్షకులు ఎక్కడ నిద్రపోయారు అని మండిపడ్డ
- ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన కురవి శ్రీ వీరభద్ర దేవస్థానంలో భక్తులు విడిచిపెట్టిన కోడెలకు, ఆవులకు రక్షణ లేకుండా పోయిందని, కనీస ఆలయ సిబ్బంది ఈవో, చైర్మన్లు పట్టించుకోకుండా మూగజీవుల ప్రాణాలతో చిలగాటమాడుతున్నారని లంబాడీ హక్కుల పోరాటం సంఘం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ హెచ్ పి ఎస్ నేతలతో కలిసి ఆలయాన్ని సందర్శించి, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న కోడెలకు, ఆవులకు ఆహార మేత వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేవాలయంలో కోడెలకు, ఆవులకు మూగజీవులకు రక్షణ లేకుండా పోయిందని, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సైతం దేవాలయ పశువుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూగజీవుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని, తక్షణమే అట్టి మూగ జీవుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఆలయ చైర్మన్, ఈవో లను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని భక్తులతో కలిసి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర నాయకులు మంగిలాల్ నాయక్,జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్,భూక్య నాగేశ్వరరావు బద్రు నాయక్ బాలాజీ నాయక్ విజేందర్ దేశియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్
# రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- విద్యార్థి పోరుగర్జన జిపి యాత్ర రథసారధి, ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిపెడ బంగ్లాలో 500 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ
- విద్యారంగా సమస్యలు పరిష్కరించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని ఎస్.ఎఫ్.ఐ నేతలు స్పష్టం
- ఎస్ఎఫ్ఐ జీపు యాత్రకు మద్దతు తెలిపిన సీఐటీయూ, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం డివైఎఫ్ఐ నాయకులు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జీపుయాత్ర మూడవరోజు మరిపెడ మండలానికి చేరుకుంది.. అనంతరం 500 మంది విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకజ వచ్చి 20 నెలలు అవుతున్న కనీసం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని విమర్శించారు.. మరిపెడ మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక రకాల సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మరిపెడ మండలాన్ని విద్యా పరంగా అభివృద్ధి బాటలో నడిపిస్తామని చెబుతూ, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచుతున్నారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉ ద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి పోరగాంచిన తీపియాత్ర బృంద సభ్యులు ఎండి అమీర్ గుండ్ల రాకేష్ పొడవుండ ఉదయ్ కళ్యాణి ఆకాష్ శృతి మహేష్ సమీర్ బాసు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మాజీ మంత్రివర్యులు, డోర్నకల్ మాజీ శాసనసభ్యులు ధరంసోత్ రెడ్యానాయక్ పుట్టిన రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారి వెంట మరిపెడ మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పరిపాలనా వ్యవస్థ నిర్మాణమే లక్ష్యం: రేవంత్ రెడ్డి

**శేరిలింగంపల్లి, సాక్ష్యం** గచ్చిబౌలిలో అత్యాధునిక సదుపాయాలతో ప్రజలకు పూర్తి సౌకర్యంగా ఉండేలా నిర్మించ తలపెట్టిన జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుద్దిల శ్రీధర్ బాబు,సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్పొరేటర్లలతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం స్టాంప్స్ %ఽ% రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా చూడదని,ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని,స్లాట్ బుకింగ్ ద్వారా ప్రభుత్వం ప్రజల సమయాన్ని చాలా వరకు ఆదా చేసిందని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి



ఈ-ఆధార్ వ్యవస్థను ప్రవేశపెట్టబోతున్నామని,ఈ వ్యవస్థ ఇప్పటికే నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఉప-రిజిస్ట్రార్ కార్యాలయాలు,ఖమ్మం జిల్లా కుసుమంచి ఉప-రిజిస్ట్రార్ కార్యాలయాలలో అమలవుతోంది మరియు త్వరలోనే అన్ని కార్యాలయాల్లో అమలు చేయబడనుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు స్టాంప్స్ %ఽ% రిజిస్ట్రేషన్ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని,ఈ సంస్కరణల కారణంగా ఇప్పటికే ప్రజలు అనేక మెరుగైన సేవలను పొందుతున్నారని,భవిష్యత్తులో ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు రేవంత్ రెడ్డి ఆలోచనల ప్రకారం,ఉప-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించి, అవసరమైనచోట సమగ్ర కార్యాలయాలను నిర్మించి ప్రజలకు ఎటువంటి పరిపాలనా ఇబ్బందులు లేకుండా సౌకర్యాన్ని కల్పించనున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యాలయాలు పనితీరును మెరుగుపరచడమే కాకుండా పర్యవేక్షణ సులభతరం అవుతుందని, అవినీతి తగ్గుతుందని, కార్యాలయాల మధ్య పని భారం సమానంగా ఉండి,ఫైళ్ల పరిశీలన వేగవంతమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, వార్డ్/ఏరియా కమిటీ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, శ్రేయభిలాషులు, అభిమానులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛన్లో కూడా " రాజకీయ లొల్లి "..?

- వికలాంగులుగా పుట్టడమే వారు చేసుకున్న పాపమా..?
- అర్థం లేని ఆలోచనతో " రీవెరిఫికేషన్ " నాటకీయమేనా..?
- దివ్యాంగుల పింఛన్ల రద్దు పై ఆగ్రహించిన "పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్..?
- బాధితులకు అండగా మేమున్నాం అంటున్న ప్రకాశంజిల్లా అధ్యక్షులు "షేక్ మక్బుల్ భాష"
- ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థ ఎన్నికల్లో సెగ మొదలు..?






**ఒంగోలు బ్యూరో ఇంఛార్జ్ : సాక్ష్యం** "పుట్టుకతోనే అంగవైకల్యం కొందరిదైతే,విధి ఆడిన ఆటలో ఓడి అంగవైకల్యం పొందిన వారు మరికొందరు".ఒక పక్క వారిని విభిన్న ప్రతిభావంతులని ప్రశంసిస్తూనే,మరో పక్క వారి పింఛన్లను రద్దు చేసి,వారి జీవితాలను జవాబు లేని నాయకులు వీరికి ఇచ్చిన హామీలతో పొంగిపోయి కొండంత ఆశతో మీకు ఓట్లు వేసి గెలిపిస్తే,మీరు గెలిచి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీరిని చిన్నచూపు చూసి రీవెరిఫికేషన్ అనే సాకుతో వారి పింఛన్లు ప్రశ్నగా మిగిల్చారని ప్రకాశం జిల్లా "పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్" అధ్యక్షులు "మక్బుల్ భాష" ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో తొలగించి వారి నోట్లో మట్టి కొట్టడం ఎంతవరకు న్యాయమో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు.రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన వికలాంగ పింఛన్లు నూటికి నూరుశాతం అర్హత కలిగి ఉన్నవేనని,అర్హత లేని అధికారులను ఎన్డీయే కూటమి ప్రభుత్వం వారు నియమించి అర్హత కలిగిన దివ్యాంగుల పింఛన్లను రద్దు చేపించిన ఎన్డీయే కూటమి ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. గతంలో అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వం వారు జారీ చేసిన "సదరం" సర్టిఫికెట్ల ఆధారంగానే అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు ప్రతి నెలా మంజూరు చేయడం జరుగుతుందని,అర్థం లేని ఆలోచనతో రీవెరిఫికేషన్ అనే కార్యక్రమాన్ని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టి అన్ని అర్హతలు ఉన్నా కూడా దివ్యాంగులపై పక్షపాత బుద్ధిని చూపి వారి పింఛన్లు రద్దు చేసి దివ్యాంగులకు అన్యాయం చేసిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేశారు. అలాగే రద్దు చేసిన పింఛన్లను మళ్లీ రీవెరిఫికేషన్ చేస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదని, నిజంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తమ ద్వారా తప్పు జరిగిందని, ఆ తప్పును సరిదిద్దుకుంటామని మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేసిన తర్వాతే రీవెరిఫికేషన్ జరిపించాలని,లేదంటే రద్దు చేసిన దివ్యాంగుల పింఛన్లను యధావిధిగా ఈ సెప్టెంబర్ నెల నుండి కొనసాగించాలని,అలా చేయలేని పక్షంలో "పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్"తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్"ప్రకాశం జిల్లా అధ్యక్షులు " షేక్ మక్బుల్ బాషా" హెచ్చరించారు.

## యూరియా పంపిణీపై రైతులకు
# ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది

- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలి,
- రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు చేసి చర్యలు తీసుకుంటాం,
- జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన యంత్రాంగం,
- ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ వెంకటేశ్వరఎరువులు దుకాణం, సాలార్ తండ ప్రాంతాలలోని ఫర్టిలైజర్ షాపులను, మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి, కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను, గోడౌన్ ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. మరిపెడ మండలం తానంచర్ల, దంతాలపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యు) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను, తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, విజయనిర్మల, శ్రీనివాస్, సంబందిత మండలాల తహసిల్దార్ లు, రాజేశ్వరరావు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు
# నిర్వహిస్తున్న జిల్లాలోని (9) షాపుల లైసెన్సులు రద్దు

– జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు,జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.



# యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం

## టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్

ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం. బంతిని బాదాల్సినప్పుడే కాదు.. కష్టం వచ్చినప్పుడు కూడా శక్తితో ఆడేందుకు ప్రయత్నిస్తాడని.. అలాంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం కంటే, ఇలా పక్కన పెట్టడం అసంబద్ధమని అశ్విన్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల జైస్వాల్ మళ్లీ తన కెరీర్‌ను మొదటి నుంచి పునరుద్ధరించుకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చిందని అశ్విన్ చెప్పకొచ్చాడు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రస్తుత టోర్నీ కోసమే కాకుండా.. భవిష్యత్ కెప్టెన్సీని దృష్టిలో పెట్టు-కొని తీసుకున్న నిర్ణయంగా అశ్విన్ చెప్పకొచ్చాడు. సెలక్టర్లు శుభ్‌మాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా పరిగణించే అవకాశం ఉందని.. బహుశా అన్ని ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా కనిపించొచ్చని.. అయితే, ప్రతి ఫార్మాట్‌లో ఒకే ఒక కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని అశ్విన్ తెలిపాడు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన వెంటనే, సామ్సన్ స్థానానికి ముప్ప ఏర్పడిందని.. దీని అర్థం సంజు సామ్సన్ ఆడకపోవచ్చని.. శుభ్‌మాన్ గిల్ ఖచ్చితంగా ఆడుతాడని, ఓపెనర్‌గా వస్తాడని పేర్కొన్నారు. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని.. గతేడాది టీ-20ల్లో మూడు సెంచరీలు చేశాడని గుర్తు చేశాడు.



# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

## కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది

### క్రికెటర్ సునీల్ గవాస్కర్

ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ – పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లూ వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ



మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి – ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ–20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# శ్రేయస్కు చోటు దక్క పోవడం అన్యాయం

## మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప

యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ–20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు–ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు– కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ–20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ–20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ–20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ–మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు–లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు.



'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ–20 వరల్డ్ కప్ కంటే ముందు టీ–మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ–మ్ఇండియా తరపున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ–20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ–20 జట్టు–కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.

# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

## సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం

టీ–20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ–మ్ఇండియా జట్టు– ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు–ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ– నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ–20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు– లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు– ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు– దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు–లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ– తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివరకు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ–20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు– గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ–20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ–20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు– ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు. గతేడాది చివరి నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు కలిసొచ్చింది. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా రెండు సెంచరీలు బాదిన భారత క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఆసియా కప్‌లోనూ ఓపెనర్‌గా రాణిస్తే.. అతడిని పక్కనపెట్టడం మేనేజ్‌మెంట్‌కు సాధ్యపడదు. ఆసియా కప్‌తో పాటు– ఆరు నెలల వ్యవధిలో జరగబోయే టీ–20 సిరీసుల్లో ఏమాత్రం ప్రదర్శన సరిగా లేకపోయినా సంజు భవిష్యత్తు మరోసారి ప్రమాదంలో పడిపోవడం ఖాయం.

# 2024 ఫైనల్లో బౌండరీ రోప్ జరిపారు

## అంబటి రాయుడు సంచలన ఆరోపణలు

గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో టీమిండియా విజేతగా నిలిచింది. సౌతాఫ్రికాతో



ఉత్కంఠగా సాగిన ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ స్టన్నింగ్ క్యాచ్‌తో చిరస్మరణీయ విజయాన్నందుకుంది. 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. అయితే బౌండరీ లైన్‌పై సూర్య పట్టిన మ్యాచ్ విన్నింగ్ క్యాచ్‌పై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. అది క్లియర్ సిక్స్ అని కొందరంటే.. ఔట్ అని మరికొందరు కామెంట్ చేశారు. ఇంకొందరు బౌండరీ రోప్ జరిపారని ఆరోపించారు. సరిగ్గా ఏడాది తర్వాత ఈ క్యాచ్ వెనుక ఉన్న మిస్టరీని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెల్లడించాడు.ఆ ఫైనల్ మ్యాచ్‌కు అంబటి రాయుడు కామెంటేటర్‌గా వ్యవహరించాడు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో సూర్య క్యాచ్‌పై రాయుడు స్పందించాడు. కామెంటేటర్ల సౌకర్యం కోసం బ్రాడ్ కాస్టర్స్ సిబ్బంది బౌండరీ లైన్ జరిపారని చెప్పాడు.'ఆ ఫైనల్ మ్యాచ్ బ్రేక్ సమయంలో వరల్డ్ ఫీడ్ కామెంటేటర్ల సౌకర్యం కోసం బౌండరీ రోప్‌ను వెనక్కి జరిపి ఒక కుర్చీ, స్క్రీన్ ఏర్పాటు చేశారు. మ్యాచ్ తిరిగి ప్రారంభమయ్యేముందు కుర్చీ, స్క్రీన్ తీసేసిన సిబ్బంది రోప్‌ను తిరిగి సెట్ చేయడం మర్చిపోయారు. అలా ఎవరికి తెలియకుండానే బౌండరీ సైజ్ పెరిగిపోయింది. ఈ విషయాన్ని మేం కామెంట్రీ బాక్స్ నుంచి గమనించాం. అదంతా దేవుడి ప్లాన్‌లా అనిపించింది.బౌండరీ లైన్ జరపకుండా ఉంచితే మాత్రం సూర్య పట్టిన ఆ క్యాచ్ సిక్స్ అయ్యేదా? అంటే కచ్చితంగా చెప్పలేను. ఎందుకంటే సూర్య ఇంకాస్త ముందు నుంచి పరుగెత్తి క్యాచ్ పట్టేవాడేమో. ఏది ఏమైనా సూర్య పట్టిన క్యాచ్ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అది క్లియర్ క్యాచ్. ఆ రోజు లక్ భారత్‌వైపు ఉంది.'అని రాయుడు చెప్పుకొచ్చాడు. ప్రపంచకప్ విజయానంతరం వివాదాస్పదంగా మారిన ఈ క్యాచ్‌పై రాయుడి మాటలతో క్లారిటీ వచ్చేసింది. డేవిడ్ మిల్లర్ కొట్టిన భారీ షాట్‌ను సూర్య బౌండరీ లైన్‌పై అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పింది.

# తొలి వన్డేలో చెలరేగిన కేశవ్ మహారాజ్

దక్షిణాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో చెలరేగిపోయాడు. తన డేంజరస్ బౌలింగ్‌తో 5 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా బ్యాటర్స్‌ను ఆధిపత్యం చెలాయించకుండా క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టాడు. అతని బౌలింగ్ కారణంగా, ఆస్ట్రేలియా పూర్తిగా వెనుకబడిపోయింది. కేశవ్ మహారాజ్ కేవలం 26 బంతుల్లో ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో తుఫాన్ ఆరంభం ఇచ్చింది. కానీ, ట్రావిస్ హెడ్ ఔట్ అయిన వెంటనే, కేశవ్ మహారాజ్ మిగిలిన ఆటగాళ్లను తన బలిపశువులా మార్చుకున్నాడు.ఈ మ్యాచ్‌లో, కేశవ్ మహారాజ్ మొదట మార్నస్ లాబుస్చాగ్నేను అవుట్ చేశాడు. అతను ఒక పరుగు మాత్రమే చేయగలిగాడు. మహారాజ్ అతన్ని ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేశాడు. ఆ తర్వాత కామెరాన్ గ్రీన్‌ను కూడా తన బాధితుడిగా చేసుకున్నాడు. కామెరాన్ గ్రీన్ మూడు పరుగులు మాత్రమే చేసి బౌల్డ్ అయ్యాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో వరుసగా రెండు బంతుల్లో కేశవ్ మహారాజ్ 2 వికెట్లు పడగొట్టాడు. అతను మొదట 5 పరుగులు మాత్రమే చేసిన జోష్ ఇంగ్లిస్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాతి బంతికే అలెక్స్ కారీకి పెవిలియన్‌కు తిరిగి వెళ్ళే మార్గాన్ని కూడా చూపించాడు. ఈ మ్యాచ్‌లో అలెక్స్ కారీ తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు.ఆరోన్ హార్డీని ఔట్ చేయడం ద్వారా కేశవ్ మహారాజ్ వన్డే ఫార్మాట్‌లో తన తొలి ఐదు వికెట్ల రికార్డును పూర్తి చేశాడు. దీనికి ముందు, మహారాజ్ వన్డే క్రికెట్‌లో ఎప్పుడూ ఐదు వికెట్లు పడగొట్టలేదు. ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌ను చాలా బాగా ప్రారంభించింది. 7 ఓవర్లలో 60 పరుగులు చేసింది. అయితే, మహారాజ్ బౌలింగ్ చేయడానికి వచ్చిన వెంటనే, అతను మ్యాచ్‌ను పూర్తిగా దక్షిణాఫ్రికా వైపు మళ్లించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో దక్షిణాఫ్రికా ముందుగా బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 296 పరుగులు చేసింది. జట్టు తరపున ఐడెన్ మార్క్రామ్ 9 ఫోర్ల సహాయంతో 82 పరుగులు చేయగా, కెప్టెన్ టెంబా బావుమా 65 పరుగులు సాధించాడు. మాథ్యూ బ్రీట్జ్కే 57 పరుగులు చేయగా, ర్యాన్ రికెల్టన్ 33 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా తరపున ట్రావిస్ హెడ్ 9 ఓవర్లలో 57 పరుగులకు నాలుగు వికెట్లు పడగొట్టాడు.



# పాక్ లెజెండ్‌పై కేసు నమోదు!

పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ చిక్కుల్లో పడ్డాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్నందుకు ఈ లెజెండరీ క్రికెటర్‌పై సైబర్ క్రైమ్ విభాగంలో కేసు నమోదైంది. పాకిస్థాన్‌లో బెట్టింగ్ పూర్తిగా నిషేధించబడినప్పటికీ.. ఆయన ఒక విదేశీ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేశారని ఆరోపణలు రావడంతో ఆయనపై పాకిస్థాన్ సైబర్ క్రైమ్ డివిజన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఈ ఘటన పాకిస్థాన్ క్రికెట్ అభిమానుల్లో తీవ్ర చర్చకు దారితీసింది.మహ్మద్ ఫయాజ్ అనే వ్యక్తి వసీం అక్రమ్‌పై "పాకిస్థాన్ జాతీయ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ "కి ఫిర్యాదు చేశారు. ఆ వ్యక్తి ఫిర్యాదు ప్రకారం.. వసీం అక్రమ్ "బాజీ" అనే విదేశీ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దీనికి సాక్ష్యంగా వసీం అక్రమ్ నటించిన ప్రకటన పోస్టర్లు, వీడియోలో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. పాకిస్థాన్‌లో ఎలక్ట్రానిక్ క్రైమ్స్ యాక్ట్ 2016 ప్రకారం ఇది చట్టవిరుద్ధం కావడంతో ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ ఫిర్యాదు అందిన తర్వాత పాకిస్థాన్ జాతీయ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు దీనిపై స్పందించారు. "వసీం అక్రమ్ ఒక విదేశీ బెట్టింగ్ యాప్‌కు ప్రచారకర్తగా ఉన్నారని మాకు ఫిర్యాదు అందింది. ఈ ఆరోపణలు నిజమైతే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటాం" అని ఓ అధికారి ధ్రువీకరించారు. 'స్వింగ్ సుల్తాన్'గా పేరుగాంచిన వసీం అక్రమ్ ఈ ఆరోపణలపై ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ఈ మౌనం ఆయన అభిమానుల్లో మరింత ఆందోళన కలిగించింది. ఓ లెజెండ్ బెట్టింగ్‌ను ప్రోత్సహించడం సరైనదేనా అని సోషల్ మీడియాలో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల ఇదే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకు ప్రఖ్యాత యూట్యూబర్ సాద్–ఉర్–రెహ్మాన్(డక్కీ బాయ్) అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వసీం అక్రమ్‌పై కూడా ఫిర్యాదు నమోదు కావడంతో, ఈ కేసు మరింత తీవ్రతను సంతరించుకుంది. పాకిస్థాన్ క్రికెట్‌లో ఒక ఐకాన్‌గా ఉన్న అక్రమ్‌పై వచ్చిన ఈ ఆరోపణలు అతని ప్రతిష్టకు భంగం కలిగించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# టీనేజ్ లైఫ్ లోని ఫన్నీ ఇన్సిడెంట్స్ ను "లిటిల్ హార్ట్స్" మూవీలో లైవ్ లీగా చూపించారు

– టీజర్ రిలీజ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి

"90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర టీజర్ ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

ఈటీవీ విన్ నుంచి నితిన్ మాట్లాడుతూ – అనగనగా, ఎయిర్, కనకమహాలక్ష్మి హ్యాట్రిక్ సక్సెస్ తర్వాత ఈటీవీ విన్ నుంచి వస్తున్న చిత్రమిది. థియేటర్స్ లో మీరు ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. థియేటర్స్ లో ఒకసారి చూస్తే మళ్లీ చూడాలని అనుకుంటారు. "లిటిల్ హార్ట్స్"ను థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్న బన్నీవాస్, వంశీ నందిపాటి గారికి థ్యాంక్స్. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" టీమ్ అందరికీ బెస్ట్ విశెస్ అందిస్తున్నా. ఒక మంచి మూవీ చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. మా డైరెక్టర్ నేను పాటలు కంపోజిషన్ టైమ్ లో భార్యాభర్తల్లా గొడవలు పడతాం. మళ్లీ కలిసిపోతాం. సాయి మార్తాండ్ నాకు బెస్ట్ ఫ్రెండ్. ఈ సినిమాను థియేటర్స్ లో చూసి ఆదరించండి. అన్నారు.

డైరెక్టర్ సాయి మార్తాండ్ మాట్లాడుతూ – ఈ రోజు "లిటిల్ హార్ట్స్" సినిమా ఈవెంట్ కోసం ప్రొడ్యూసర్ ఆదిత్య హాసన్ తో మాట్లాడాను. అతను యూఎస్ లో తన నెక్ట్స్ మూవీ కోసం లొకేషన్స్ చూస్తున్నాడు. "లిటిల్ హార్ట్స్" నచ్చకుంటే నా నెక్ట్స్ సినిమాలు చూడకండి అని ఆడియెన్స్ తో చెప్పాలని అనుకుంటున్నా అని ఆదిత్యతో అన్నాను. అతను వెంటనే నవ్వుతూ అలా చెప్పకు అని అన్నాడు. 2గంటల 3 నిమిషాల సినిమా చాలా బాగా వచ్చింది. థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. మంచి ప్రయత్నం చేశామని నమ్మకంతో మేమంతా ఉన్నాం. అన్నారు.

నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమాలో నటించేప్పుడు మా డైరెక్టర్ సాయి సెటిల్డ్ గా పర్ ఫార్మ్ చేయండి సార్ అంటూ



వెంటపడేవాడు. ఎంత సెటిల్డ్ గా నటించినా, మళ్లీ ఇంకాస్త అనేవాడు. ఈ సినిమా తర్వాత నాకు సెటిల్డ్ స్టార్ అనే బిరుదు వస్తుందేమో చూడాలి. డబ్బింగ్ చెప్పేప్పుడు కూడా సెటిల్డ్ గా చెప్పండి అనేవారు. ఈ సినిమాలో నాకొక కొత్త తరహా క్యారెక్టర్ లో నటించే అవకాశం దక్కింది. థియేటర్స్ లో ఈ సినిమాను తప్పకుండా చూడాలని కోరుతున్నా. ముఖ్యంగా మౌళి తనుజ్ కు ఈ చిత్రంతో చాలా మంచి పేరు వస్తుంది. అన్నారు.

హీరోయిన్ శివానీ నాగరం మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమాలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. టీజర్ మీకు నచ్చిందని నమ్ముతున్నా. నేను కాత్యాయని అనే క్యారెక్టర్ లో నటించాను. ఇలాంటి పాత్ర చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. ఆ కోరిక "లిటిల్ హార్ట్స్" చిత్రంతో తీరింది. రాజీవ్ గారి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. "లిటిల్ హార్ట్స్"ను థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్న బన్నీవాస్, వంశీ నందిపాటి గారికి థ్యాంక్స్. మంచి కంటెంట్ ఎక్కడున్నా వాళ్లు సపోర్ట్ చేస్తుంటారు. అన్నారు.

హీరో మౌళి తనూజ్ మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ టీజర్ రిలీజ్ కు వచ్చిన డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి థ్యాంక్స్. దర్శకుడు సాయి మార్తాండ్ "లిటిల్ హార్ట్స్" స్క్రిప్ట్ నా దగ్గరకు తీసుకొచ్చినప్పుడే బాగా నవ్వుకున్నాం. ఇది థియేట్రికల్ గా రిలీజ్ చేసే మూవీ అని ఫిక్స్ అయ్యాం. ఎంటర్ టైనర్ మూవీస్ థియేటర్స్ లోనే చూడాలి. ఓటీటీలో చూస్తే ఆ ఫన్ దొరకదు. మా మూవీ కోసం ప్రతి కాస్ట్ అండ్ క్రూ మెంబర్ కష్టపడి పనిచేశారు. ఎంతో ఎఫర్ట్స్ పెట్టారు. బాధ్యత లేకుండా అల్లరిగా తిరిగే కొడుకు, అతని తండ్రి మధ్య క్రియేట్ అయ్యే ఫన్ కోసం ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలి. అన్నారు.

ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ – మా "లిటిల్ హార్ట్స్" సినిమా టీజర్ లాంఛ్ చేసేందుకు వచ్చిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి థ్యాంక్స్. ఆయన మంచి సినిమాలు చేయడమే కాదు అందరికీ రీచ్ అయ్యేలా ఎలా ప్రమోట్ చేయాలో చేసి చూపించారు. "లిటిల్ హార్ట్స్" సినిమా చూసి మీరంతా థియేటర్స్ లో కడుపునొప్పి పుట్టేలా నవ్వితే వాళ్లకు కడుపునొప్పి తగ్గేందుకు మెడిసిన్స్ ఫ్రీగా ఇస్తాం. సెప్టెంబర్ 12న మా మూవీని థియేటర్స్ లో తప్పకుండా చూడండి. అన్నారు.

ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ – అనిల్ రావిపూడి గారి సినిమాలు చూసి బయటకు హ్యాపీగా వస్తాం. ఆయనలోని పాజిటివ్ ఎనర్జీనే మనందరికీ హ్యాపీనెస్ ఇస్తుంది. అందుకే ఆయనను నా మూవీస్ ప్రమోషన్స్ లో ఎక్కడైనా ఒక దగ్గరైనా వచ్చేలా చూసుకుంటా. అనిల్ గారి సినిమాలన్నీ మనకు స్ట్రెస్ బస్టర్స్. ఆయనను "లిటిల్ హార్ట్స్" టీజర్ కోసం అడిగినప్పుడు తప్పకుండా వస్తానని అన్నారు. ఎంతో బిజీగా ఉన్నా ఆయన మా ఈవెంట్ కు రావడం హ్యాపీగా ఉంది. "లిటిల్ హార్ట్స్" సినిమాను ఇప్పటికి మూడుసార్లు చూశాను. మిమ్మల్ని థియేటర్స్ లో నవ్వించడంలో ఎక్కడా ఫెయిల్ కాదు. ఇంటర్ చదివిన పిల్లలు ఉన్న ప్రతి పేరెంట్ చూడాల్సిన చిత్రమిది. మీ పిల్లాడు బయట ఏం చేస్తున్నాడో మా మూవీలో చూస్తే తెలిసిపోతుంది. అన్నారు.

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ – టీనేజ్ లో ఉండే సరదా లైఫ్ మనందరికీ దాదాపు ఒకేలా ఉంటుంది. టీనేజ్ బ్యాక్ డ్రాప్ లో మూవీ చాలా బాగుంటుంది కదా అని డిస్కషన్ చేస్తున్న టైమ్ లో "లిటిల్ హార్ట్స్" టీజర్ నా దగ్గరకు వచ్చింది. ఈ టీజర్ లో చూపించినట్లు గల్లీలో కొట్లాటలు, ఇంట్లో పేరెంట్స్ తో చివాట్లు, అమ్మాయి చుట్టూ చక్కర్లు, ఎంసెట్ ఎగ్జామ్ టెన్షన్స్..ఇవన్నీ లైవ్ లీగా అనిపించాయి. టీజర్ నాకు బాగా నచ్చింది. కామెడీ మూవీని థియేటర్స్ లో చూస్తే ఆ వైబ్ అలా అందరికీ రీచ్ అవుతుంది. నా మూవీస్ ద్వారా నేనది ఎక్స్పీరియన్స్ చేశాను. ఈ యంగ్ టీమ్ తమ సినిమాను థియేటర్స్ లోకి తీసుకొస్తున్న గట్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ టీమ్ అందరినీ మీరు ఎంకరేజ్ చేయండి. "లిటిల్ హార్ట్స్" సినిమా మీ అందరికీ నచ్చుతుంది. బన్నీ వాస్ గారు కొన్ని సీన్స్ చెప్పినప్పుడు బాగున్నాయి అనిపించింది. లిటిల్ హార్ట్స్ అనేది మంచి టైటిల్, ప్రేమించుకుందాం రా సినిమాలో వెంకటేష్ గారు గుర్తొచ్చారు. అంత కనెక్ట్ అయ్యేలా టైటిల్ ఉంది. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" చూసినప్పుడు ఆదిత్య హాసన్ తో మాట్లాడాను. హెల్దీ, టిపికల్ కామెడీ టైమింగ్ తో ఆ సిరీస్ చేశారు. జంధ్యాల గారి స్టైల్ లో మమ్మల్ని ఇన్స్ పైర్ చేసేలా ఆ సిరీస్ రూపొందించాడు. "లిటిల్ హార్ట్స్" లాంటి కంటెంట్ ప్రొడ్యూస్ చేసిన ఆదిత్యకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. డైరెక్టర్ సాయి మార్తాండ్ టేకింగ్, స్టైల్, టైమింగ్ చాలా బాగుంది. ఆయనకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. నీ కష్టం, నీ క్రియేటివిటీనే స్టేట్ మెంట్ గా భావించు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరణ చూపిస్తారు. శివానీ బిజీ హీరోయిన్ అవుతోంది. రాజీవ్ గారు ఈ అల్లరి కొడుకును భరించే తండ్రిగా ఆకట్టుకునేలా నటించారు. ఈటీవీ విన్ సాయి, నితిన్ కు నా అభినందనలు, మంచి కంటెంట్ తీసుకొస్తున్నారు. మంచి కంటెంట్ థియేటర్స్ లోకి రావాల్సిన అవసరం ఉంది. మీరు వీలైనన్ని ఎక్కువ మూవీస్ థియేటర్స్ కు తీసుకురావాలని కోరుతున్నా. వంశీ గారికి, బన్నీవాస్ గారికి కంగ్రాట్స్ చెబుతున్నా, వాళ్లు ఈ మూవీతో హిట్ కొట్టినట్లే. అన్నారు.



## ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'లో ఎన్నడూ చూడని కొత్త లుక్ లో మెస్మరైజ్ చేయబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'లో ఇప్పటివరకూ ఎన్నడూ చూడని కొత్త లుక్ లో కనిపించబోతున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ పెద్దిలో నెవర్ బిఫోర్ లుక్‌తో మెస్మరైజ్ చేయడానికి రెడీ అయ్యారు. టాప్ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ కోసం స్పెషల్ కేర్ తీసుకొని సరికొత్త లుక్ లో ప్రెజంట్ చేయబోతున్నారు. రామ్ చరణ్ స్టైల్, స్వాగ్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేయనున్నారు. రీసెంట్ గా స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ తో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

రామ్ చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వి కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. రామ్ చరణ్ పుట్టినరోజు మార్చి 27, 2026న ఈ చిత్రం విడుదల కానుంది.

## ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

### అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.



ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

## హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్‌ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.





## నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్ నటించిన "నేనెవరు?" టైటిల్ లోగో లాంచ్ చేసిన సినీ ప్రముఖులు!!!!

### దర్శకుడిగా చిరంజీవికి ఉజ్వల భవిష్యత్ ఉందని కితాబు!!!!

ఇటీవల కాలంలో చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్, "నువ్వేకావాలి, ప్రేమించు" వంటి సూపర్ హిట్ ఫిల్మ్స్ ఫేమ్ సాయికిరణ్, జోగిని శ్యామల ముఖ్యపాత్రల్లో యువ ప్రతిబాశాలి చిరంజీవి తన్నీరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సందేశభరిత వినోదాత్మక చిత్రం "నేనెవరు?" జై చిరంజీవ మూవీ మేకర్స్ పతాకంపై సరికొండ మల్లిఖార్జున్ సమర్పణలో అండేకర్ జగదీష్ బాబు – సకినాన భూలక్ష్మి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంతో వైజాగ్ సత్యానంద్ శిష్యులు అభిలాష్, సాయిచెర్రి హీరోలుగా పరిచయమవుతున్నారు. దీపిక – సోనాక్షి,జబర్దస్త్ రాజమౌళి.... ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రం షూటింగ్ ముగించుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది!!

త్వరలో విడుదల తేది ప్రకటించుకోనున్న ఈ చిత్రం టైటిల్ లోగోను తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు – ప్రముఖ నిర్మాత కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వి.సముద్ర ఆవిష్కరించి చిత్ర యూనిట్ కి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ లోని, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్ లో జరిగిన ఈ వేడుకలో చిత్రబృందం పాల్గొని, ఈ సినిమా తామందరికీ పేరు తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు!

## మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

### బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్

నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756